ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక


సంపుటి:01 | సంచిక:26 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం 21 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

జైశంకర్‌కు నోటీసులు..
## 'సర్'పై విచారణ


2 లో

ఎల్‌నినో ప్రభావం..
# ముందే అంచనా

- ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ కార్యాచరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రైతులను ఆదుకోవడం, నిత్యావసరాల ధరల నియంత్రణే ప్రధాన లక్ష్యం
- బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలు అదుపులో ఉంచాలని ఆదేశం
- డిమాండ్‌కు తగిన పంటల సాగు, వర్షాధార వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచన
- విపత్తును ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం



**అమరావతి:**రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణ ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, ఆర్‌ఎస్కే సిబ్బందితో ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎల్ నినో వంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరగకుండా నియంత్రించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విపత్తును ఒక సవాలుగా స్వీకరించి, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ఎల్ నినో పరిస్థితులను మనం ముందుగానే అంచనా వేశాం. దీనికోసం సిద్ధం చేసుకున్న యాక్షన్ వివరాలు2లో..

# దళితుల భూముల జోలికి వెళ్లం

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు

దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా

భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ

**హైదరాబాద్:**రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారుదళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన



మొదలైందిఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## లిఫ్ట్‌లో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన హైడ్రా

మూసాపేటలో లిఫ్ట్ ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తి

లిఫ్టుకు, గోడకు మధ్య వేలాడుతూ నరకయాతన

గంటన్నర పాటు శ్రమించి కాపాడిన డీఆర్‌ఎఫ్ బృందం

గోడను పగలగొట్టి, హైడ్రాలిక్ కట్టర్‌తో రెస్క్యూ ఆపరేషన్

క్షతగాత్రుడి కాలికి ఫ్రాక్చర్.. ఆసుపత్రికి తరలింపు


2 లో

మళ్లీ పెరగనున్న
## ఇంధన భారం?


2 లో

# వేగంగా దూసుకొస్తున్న తుఫాన్

**అమరావతి :** తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర అండమాన్ సముద్రం పరిసరాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం వేగంగా బలపడుతుంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తూ, సెప్టెంబర్ 21 నాటికి వాయుగుండంగా, 22 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత సెప్టెంబర్ 23 ఉదయానికి ఇది ఉత్తర ఆంధ్రప్రదేశ్ -- దక్షిణ ఒడిశా తీర సమీపానికి చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు. దీనికి తోడు దక్షిణ కోస్తాంధ్ర, అంతర్గత కర్నాటక మీదుగా విస్తరించిన ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పూర్తిగా మారిపోనుందికోస్తాంధ్ర, యానాంలో విస్తారంగా వానలు ....ఈ వాతావరణ వ్యవస్థల ప్రభావంతో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో రాగల మూడు రోజులు వర్షాలు విస్తారంగా కురవనున్నాయి. ఆదివారం, సోమవారం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉండగా, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ముఖ్యంగా మంగళవారం తీవ్రత మరింత పెరిగి, తీర ప్రాంతాల్లోని అనేక చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. ఆ సమయంలో తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే అవకాశముంది. రాయలసీమలో జోరు వర్షాలు ...మరోవైపు వివరాలు2లో..



ఎవరి చేతిలో
## బాణాన్ని కాదు: కవిత

కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ

కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు

అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య

యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన


2 లో

## విద్యార్థినుల హాస్టళ్లపై రాహుల్ గళం

విద్యార్థినుల హాస్టల్ వసతి కొరతపై ప్రభుత్వాన్ని నిలదీసిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** విద్యార్థినుల హాస్టల్ వసతి కొరతపై లోక్‌సభ ప్రతిపక్ష?నేత రాహుల్‌గాంధీ ఆదివారం ప్రధాని మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యపై ప్రధాని మోడీ వివరణనివ్వాలని ఆయన కోరారు. దీపాలు వెలిగించడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు ఉంది కానీ, మా హాస్టళ్లకు ఎందుకు డబ్బులేదని శనివారం ఇండోర్‌లో జరిగిన 'విద్యార్థుల గళం' కార్యక్రమంలో ఒక విద్యార్థిని ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలను రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. "అక్కడ హాస్టల్ లేదు, అందుకే ఆ విద్యార్థిని పీజీలో ఉండాల్సి వస్తోంది. కేవలం సురక్షితంగా ఉండటం కోసమే లక్షలు ఖర్చు చేస్తున్నారు. నెలకు చెల్లించాల్సిన అద్దె గురించిన ఆందోళన, నిరాశ్రయురాలవుతామనే భయం – వీటన్నిటి మధ్య ఆమె చదువుకోవాల్సి వస్తోంది," అని రాహుల్‌గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. కేవలం హాస్టల్ వసతి లేకనే చాలా మంది బాలికలు తమ వివరాలు2లో..



ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి
## ముహూర్తం ఖరారు

ఈ ఏడాది 12 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

సెప్టెంబర్ 25న హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం

శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిగా దర్శనమిస్తున్న వినాయకుడు

అనంత చతుర్దశి రోజున నిమజ్జన కార్యక్రమం:


2 లో

# జైశంకర్‌కు నోటీసులు..
# 'సర్'పై విచారణ

దిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పలువురు ప్రముఖులకు ఎన్నికల సంఘం నోటీసులిస్తోంది. ఇప్పటికే దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులివ్వడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తోపాటు ఆయన భార్య క్యోకో జైశంకర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. 'అన్‌మ్యాప్డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కింద ఈ నోటీసులు జారీ అయ్యాయి. వారి ప్రస్తుత వివరాలను ఎస్ఐఆర్–2002 వివరాలతో మ్యాపింగ్ చేయకపోవడంతోనే నోటీసులు జారీ చేసినట్లు ఈసీ వెల్లడించింది. జైశంకర్, ఆయన భార్యకు న్యూదిల్లీ అసెంబ్లీ పరిధిలోని సుందర్‌బాగ్‌లో ఓటు హక్కు ఉందిమరోవైపు సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ భార్య షెబా బ్రిట్టాస్, కుమారుడు ఆనంద్‌కు కూడా 'సర్' నోటీసులు అందాయి. గత రికార్డులతో షెబా పేరు సరిపోలకపోవడంతో ఆమెకు, ఆనంద్‌కు నోటీసులు జారీ అయ్యాయి. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య సునీతా ద్వివేదికి కూడా 'అన్‌మ్యాప్డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కింద నోటీసులిచ్చినట్లు తెలుస్తోంది.

## లిఫ్ట్ ప్రమాదం నుంచి వ్యక్తికి విముక్తి

హైదరాబాద్: నగరంలోని మూసాపేటలో ఆదివారం ఓ భవనంలో ప్రమాదం జరిగింది. లిఫ్టుకు, గోడకు మధ్య ఇరుక్కుని ప్రాణాపాయ స్థితిలో వేలాడుతున్న ఓ వ్యక్తిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందం గంటన్నర పాటు శ్రమించి సురక్షితంగా కాపాడింది. ఈ ఘటన మూసాపేట ఆంజనేయ నగర్‌లోని ఓ మూడంతస్తుల భవనంలో చోటుచేసుకుందివివరాల్లోకి వెళితే, బాధితుడు మురళి (40), తన భార్యతో కలిసి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి రెండో అంతస్తుకు లిఫ్ట్‌లో వెళ్లారు. రెండో అంతస్తు రాగానే ఆయన బయటకు అడుగుపెట్టే ప్రయత్నం చేశారు. అదే సమయంలో మూడో అంతస్తులో ఉన్న ఎవరో లిఫ్ట్ బటన్ నొక్కడంతో అది ఒక్కసారిగా పైకి కదిలింది. దీంతో మురళి ఒక కాలు రెండో అంతస్తులో, మరో కాలు లిఫ్ట్‌లో ఉండగానే ప్రమాదం జరిగింది. ఆయన శరీరం లిఫ్టుకు, గోడకు మధ్య ఇరుక్కుపోగా, కాలు గ్రిల్స్‌లో చిక్కుకుని వేలాడసాగారు.లిఫ్ట్‌లోనే ఉన్న ఆయన భార్య కేకలు వేయడంతో అపార్ట్‌మెంట్ వాసులు వచ్చి కాపాడేందుకు విఫలయత్నం చేశారు. అనంతరం ఉదయం 9:15 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. వెంటనే కూకట్‌పల్లిలోని డీఆర్ఎఫ్ బృందం మార్షల్ జేడీవీ ప్రసాద్ నేతృత్వంలో 9:30 గంటలకే ఘటనా స్థలానికి చేరుకుంది. పరిస్థితి తీవ్రతను గమనించి సనత్‌నగర్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు తెచ్చిన హైడ్రాలిక్ కట్టర్ సాయంతో, లిఫ్ట్ పక్కన ఉన్న గోడను బద్దలుకొట్టి సుమారు గంటన్నర పాటు శ్రమించి మురళిని బయటకు తీశారు. ఉదయం 10:50

## మళ్లీ పెరగనున్న ఇంధన భారం?

హర్మూజ్ జలసంధిప్రాంతంలో చమురు రవాణాకు అంతరాయం ఏర్పడటం, మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ఒత్తిడి పెరుగుతోంది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ సహా పలు దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగినట్లు సమాచారం.ఈ పరిణామాల ప్రభావం భారత్‌పైనా పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు మరింత పెరిగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలపై ఒత్తిడి పెరగవచ్చని వారు పేర్కొంటున్నారుఇంధన ధరలు పెరిగితే రవాణా వ్యయాలు కూడా పెరిగే అవకాశం ఉంది. దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు, ఇతర వినియోగ వస్తువుల ధరలపై కూడా ఒత్తిడి ఏర్పడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. హర్మూజ్ జలసంధిలో పరిస్థితులు ఎంతకాలం కొనసాగుతాయి, అంతర్జాతీయ ముడిచమురు ధరలు ఏ స్థాయిలో స్థిరపడతాయి అన్నదానిపైనే భారత్‌పై ప్రభావం తీవ్రత ఆధారపడి ఉంటుంది.

## విద్యార్థినుల హాస్టళ్లపై రాహుల్ గళం



మొదటి పేజి తరువాయి

చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని అన్నారు. ఆ విద్యార్థి అడిగిన ప్రశ్నకు మీదగ్గర సమాధానం ఉందా అని ప్రధాని మోడీని నిలదీశారు. ఇక ఇంటి అద్దె భత్యం (హౌసింగ్ అలవెన్స్) సంగతేంటని ప్రధాని మోడీని నిలదీశారు. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా అది పెరగదని, పైగా అది అవినీతికి బలైపోతోందని అన్నారు."పిఆర్ కార్యక్రమాలు. డిజైనర్ దుస్తులు. విలాసవంతమైన కార్లు. విమానాలు. చర్మ సంరక్షణ. భారతదేశ యువత విద్య తప్ప మిగతా అన్నింటికీ ప్రధాని దగ్గర డబ్బు ఉంది అని కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం ప్రతినిధి పవన్‌ఖేరా విమర్శించారు. మౌలిక సదుపాయాలు లేవని, నాణ్యమైన ఉపాధ్యాయులు లేరని, శిక్షణ లేదని, హాస్టళ్లు, ఉద్యోగాలు లేవని అన్నారు. ఈ సమయంలో ఆయన డిగ్రీ ప్రామాణికత అప్రస్తుతమని, విద్య పట్ల ఆయనకున్న ధిక్కార భావమే, ఆయన ఎంతటి 'విద్యావంతుడో' వివరిస్తుందని పవన్ ఖేరా విమర్శించారు.

# వేగంగా దూసుకొస్తున్న తుఫాన్

మొదటి పేజి తరువాయి

రాయలసీమ జిల్లాల్లోనూ వర్ష ప్రభావం కనిపించనుంది. ఆదివారం అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. సోమ, మంగళవారాల్లో కూడా బలమైన ఉపరితల గాలులతో పాటు ఒకటి రెండు చోట్ల మోస్తరు జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేశారుతీవ్ర వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తమ పంట ఉత్పత్తుల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ విభాగం సూచించింది.

### తెలంగాణలో మళ్లీ చురుకైన రుతుపవనాలు..
### పలు జిల్లాల్లో భారీ వర్షాలు

తెలంగాణలో వర్షాలు మళ్లీ జోరందుకున్నాయి. నిన్నటి నుంచి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలైన మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేటలో కుండపోత వానలు పడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగులో ప్రారంభమైన వానలు.. జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్,

సూర్యాపేట జిల్లాలకూ విస్తరించాయి. రానున్న కొన్ని గంటల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.మరోవైపు, రెండు రోజులుగా విరామం ఇచ్చిన వానలు శనివారం సాయంత్రం హైదరాబాద్‌ను ముంచెత్తాయి. నగరం యొక్క దక్షిణ, మధ్య ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హయత్‌నగర్‌లో అత్యధికంగా 63.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పరిసరాల్లో 59.5, రాజేంద్రనగర్‌లో 44.3, శివరాంపల్లిలో 44 మిల్లీమీటర్ల వర్షం పడింది. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్ష తీవ్రత ఒకేలా లేదు. రాబోయే నాలుగైదు రోజులు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉరుములతో కూడిన వర్షాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో తెలంగాణకు మరో అల్పపీడనం ముప్పు పొంచి ఉంది. సెప్టెంబర్ 23–25 మధ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం ఉత్తర ఆంధ్రప్రదేశ్--దక్షిణ ఒడిశా తీరం వైపుగా పయనిస్తే తెలంగాణలో వర్షాలు మరింత తీవ్రరూపం దాల్చవచ్చు.దీని ప్రభావంతో ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు, దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే, అల్పపీడనం దిశను బట్టి వర్షపాతం విస్తరణలో మార్పులు ఉండొచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

హైదరాబాద్:అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవితఃతాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారుసభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా పులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారుఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని



గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారుదేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ముహూర్తం ఖరారు



హైదరాబాద్:హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం తేదీ ఖరారైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 25న, శుక్రవారం రోజున గణనాథుడిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. అనంత చతుర్దశి పర్వదినం సెప్టెంబర్ 25న రావడంతో, అదే రోజు నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారుఈ సంవత్సరం ఖైరతాబాద్ వినాయకుడు "శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతి"గా భక్తులకు దర్శనమిస్తుండడం తెలిసిందే. ప్రతి ఏటా 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు, ఈసారి ఒక రోజు అదనంగా 12 రోజుల పాటు కొనసాగనుండటం విశేషం. దీంతో భక్తులకు స్వామి వారిని దర్శించుకునేందుకు అదనపు సమయం లభించనుంది.ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా భారీ ఏర్పాట్ల మధ్య మహాగణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిమజ్జనం తేదీ ఖరారు కావడంతో, భక్తులు మరియు నగర వాసులలో ఉత్సాహం నెలకొంది.

# మహాభారతం భీముడిపై కేసు నమోదు!

### పెళ్లి పేరుతో మోసం ముంబై ఎయిర్‌పోర్టులో అరెస్ట్

శేరిలింగంపల్లి,: పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడనే ఫిర్యాదుతో నటుడు, అంతర్జాతీయ రెజ్లర్ సౌరవ్ గుర్జార్‌పెగచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం ముంబై విమానాశ్రయం ఎగ్జిట్‌లో అతన్ని అదుపులోకి తీసుకుని, శనివారం హైదరాబాద్‌కు తీసుకొచ్చి రిమాండ్‌కు తరలించారు.గచ్చిబౌలిలో నివసిస్తున్న 37 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్(రాశీట్‌ఘుతీవ జుఅస్త్రఅవవతీ) ఆగస్టు మధ్యలో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చింది. కర్ణాటకకు చెందిన ఆమెకు 2016లో వివాహం జరిగి, తర్వాత విడాకులు తీసుకున్నారు. 2021లో అమెరికాలో ఉండగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సౌరవ్‌తో పరిచయం ఏర్పడిందని, వాట్సాప్‌లో సంబంధం పెరిగిందని ఫిర్యాదులో పేర్కొంది.డిసెంబర్ 25, 2021న తొలిసారి ప్రత్యక్షంగా కలిశామని చెప్పింది. భార్యకు ఉండే హక్కులన్నీ ఇస్తానని హామీ ఇచ్చి శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది.కలిసి వ్యాపారం చేద్దామని ఒప్పించి అమెరికాలోని ఉద్యోగం వదిలేయించాడని, తర్వాత పెళ్లి గురించి అడిగినప్పుడల్లా ఫోన్ బ్లాక్ చేసి దూరంగా ఉండేవాడని తెలిపింది.2025 అక్టోబర్ నుంచి 2026 మార్చి వరకు తనతో కలిసి ఉన్నాడని, గచ్చిబౌలిలోని టీఎన్‌జీఓస్ కాలనీలో కూడా కొద్ది రోజులు



నివసించాడని ఫిర్యాదు. ఆ తర్వాత ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయాడని ఆమె ఆరోపించింది. శారీరక, మానసిక వేధింపులు కూడా ఉన్నాయని పేర్కొంది.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి లుక్‌అవుట్ నోటీసు జారీ చేశారు. ముంబైలో పట్టుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ కె. సైదులు విచారణ చేపడుతున్నారు.సౌరవ్ గుర్జార్ మహాభారతం సీరియల్‌లో భీముడు పాత్ర పోషించి పేరు తెచ్చుకున్నారు.

### నిజాం ఆస్తుల కన్నా.. కేసీఆర్ ఆస్తులే ఎక్కువ!



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్, అజీజ్ నగర్‌లో ఖీూలో కట్టిన ఫామ్ హౌస్ ను అధికారులతో కాంగ్రెస్ ఎంపీలుఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కలిసి పరిశీలించారు. చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్‌అజీజ్ నగర్ లో శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు రాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి(మాట్లాడుతూ... ప్రజల వాస్తవాలు తెలియాలనే భూములు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎక్కువ అన్నారు. ఈ ఆస్తులన్నీ మీ తాతల నుంచి వచ్చాయా?, కేటీఆర్ 2009లో లేని ఆస్తులు ఇప్పుడు ఎలా వచ్చాయి?, ఉద్యమ సమయంలో లేని ఫామ్ హౌస్ హరీశ్ రావు(ఝుతీఅంస్త్ర ఞుశీ)కు ఇప్పుడు ఎలా వచ్చింది?, కేసీఆర్ ఫామ్ హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదు? అని ఎంపీ చామల వరస ప్రశ్నలు సంధించారు. 300 ఎకరాల భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారని సంచలన ఆరోపణలు చేశారు. ఇప్పుడు మీకున్న ఆస్తులు అఫిడవిట్ లో ఎందుకు లేవన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని విమర్శించారు. 76 సర్వే నంబర్ లోని ఫామ్ హౌస్ ను హరీశ్ రావు కొన్నారు.. ఇన్ని ఆస్తులు కొనడానికి డబ్బులు ఎక్కడి నుంచివచ్చాయని ఎంపీ చామల ప్రశ్నించారు. కాళేశ్వరం(ఖుశ్రీవంస్త్రఝుతీుఎ ాఇఱ ×తీతీఅస్త్రుఁఅశీఅ ాతీశీయవష్ట) డబ్బులతోనే ఆస్తులు కొన్నారా? కేసీఆర్ కుటుంబసభ్యుల వద్ద వందల ఎకరాలకు పైగా భూమి ఉందన్నారు. అసైన్డ్ భూములను ఎలా కొంటారన్న చామల ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ సీఎంకు ఇన్ని ఫామ్ హౌస్ లు లేవన్నారు. మీ ఆస్తులపై తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### వెయ్యి డ్రోన్లతో.. రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్..



రష్యా–ఉక్రెయిన్ లమధ్య దాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి ఉక్రెయిన్ దళాలు రష్యాపై ఏకంగా వెయ్యికిపైగా డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. మాస్కోలోని పలు ప్రదేశాలే లక్ష్యంగా దాడులు చేపట్టినట్లు (ఖనతీఘుఐఅవ ఘ్ఖుఎని) ఉక్రెయిన్ సైన్యం వెల్లడించింది. మాస్కో ఆయిల్ రిఫైనరీకి సమీపంలోనూ ఈ దాడులు జరగడంతో అక్కడ పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. భారీగా పొగ వ్యాపించింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశ రాజధానిపై ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారని మాస్కో మేయర్ అభివర్ణించారు. మరో 450 ఉక్రెయిన్ డ్రోన్లను తమ దళాలు కూల్చివేశాయన్నారుపలు డ్రోన్లు మాస్కోలోని కీలక ఆయిల్ రిఫైనరీలు సహా నాలుగు భవనాలను తాకినట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు క్రిమియాపైనా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున దాడులు కొనసాగిస్తోంది. సైనిక సరఫరాలను, విద్యుత్తు వ్యవస్థల్ని స్తంభింపజేసేలా తాజా దాడులు

## ఎల్‌నినో ప్రభావం..ముందే అంచనా

మొదటి పేజి తరువాయి

ప్లాన్ ప్రకారం ప్రతి ఒక్కరూ పనిచేయాలి. ఎల్ నినో ప్రభావం కేవలం రైతులపైనే కాదు, అన్ని వ్యవస్థలపైనా పడుతుంది. కాబట్టి రైతులను కాపాడుకుంటూనే, వినియోగదారులపై ధరల భారం పడకుండా చూడటం మన బాధ్యత" అని అన్నారు. బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు వంటి నిత్యావసరాల ధరలను కచ్చితంగా అదుపులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. గోదాముల్లోని బియ్యం నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేసి, ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉల్లి కొరతను అధిగమించేందుకు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉల్లి సాగును ప్రోత్సహించాలని తెలిపారు.రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను వివరిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 50.7 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా ప్రకాశం, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 30.84 లక్షల హెక్టార్లకు గాను, ఇప్పటివరకు 79 శాతం భూముల్లోనే సాగు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు పంటల బీమా మొత్తాలు వారికి అందేలా చూడాలని, డిమాండ్ ఆధారిత పంటల సాగుపై దృష్టి సారించాలని ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, హైరిస్క్ జోన్‌లోని ఉద్యాన పంటలను కాపాడేందుకు రూ.190 కోట్లు కేటాయించామని, ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖరీఫ్ కంటింజెన్సీ ప్రణాళిక కోసం రూ.60 కోట్లు సిద్ధం చేశామని, 1.31 లక్షల క్వింటాళ్ల విత్తనాలను 80 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేశామని తెలిపారు.

## బస్సులో కొట్లాడుకున్న మహిళలు (వైరల్ వీడియో)



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

ఘటన వివరాలు: ఏపీలోని తిరుపతి బస్టాండ్‌లో సీటు కోసం మొదలైన మహిళల గొడవ రైల్వేకోడూరు వరకు చేరింది. బస్సులో ప్రయాణిస్తున్న ఇరువర్గాల మధ్య తలెత్తిన వివాదం దాడికి దారి తీసింది.

పెరిగిన ఉద్రిక్తత: రైల్వేకోడూరు ప్రయాణికులు తమ బంధువులకు సమాచారం ఇవ్వడంతో, బస్సు రైల్వేకోడూరు చేరుకోగానే ఒక్కసారిగా దాడి జరిగింది. మహిళలు ఒకరికొకరు జుట్టు పట్టుకుని కొట్లాడుకున్నారు.

పోలీసుల జోక్యం: సమాచారం అందుకున్న పోలీసులు బస్సును స్టేషన్ వద్ద నిలిపి, మిగిలిన ప్రయాణికులను వేరే బస్సులో సురక్షితంగా పంపించారు.

## జగిత్యాల మోచి బజార్లో పలు గణనాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ జ్యోతి లక్ష్మణ్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

జగిత్యాల పట్టణం 40వ వార్డు లో మోచి బజార్ లోని పలు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాలా జ్యోతి లక్ష్మణ్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ విగ్నేశ్వరుడు అంటే మన పండుగలలో మొదలు పూజించేది వినాయకుడిని మాత్రమేనని అందుకే వినాయకుడికి ప్రత్యేకత స్థానం ఉన్నదని అన్నారు

వారి వెంట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, టీపీసీసీ సెక్రెటరీ బండ శంకర్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూసరి అనిల్ కుమార్ మరియు భగత్ సింగ్ యూత్ సభ్యులు, స్వసిక్ యూత్ సభ్యులు, శ్రీ చైతన్య యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సింహాచలం జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం, ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింహాచలం జగన్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు.

ఎండపెల్లి మండలం గుల్లకోట జగన్ నివాసానికి చేరుకున్న నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ ఆత్మహత్యకు పాల్పడి మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి, విచారానికి గురిచేసిందన్నారు.

బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.

అనంతరం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, గుల్లకోట మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప-తిరుపతి, సీనియర్ నాయకులు కల్వాల గంగాధర్ రావు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, ఉద్యమకారులు, సీనియర్ పార్టీ నాయకులు పడిదం నారాయణ, చుంచు మల్లేశం, పడిదం వెంకటేష్, రామగిరి మల్లేష్, దుర్గం కృష్ణ, అరెల్లి బాబా రాజు, భూసారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లో గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో విజయవంతం కావాలి

**జగిత్యాల లో గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో విజయవంతం కావాలి**
**-మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

జగిత్యాల పట్టణ కేంద్రంలోశ్రీ భక్త మార్కండేయ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల కరపత్రాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్కు పద్మశాలి సేవా సంఘం మార్కండేయనగర్ అడహక్ కమిటీ సభ్యులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు జగిత్యాల ప్రజలందరిపై ఉండాలని, భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన పద్మశాలి సేవా సంఘం మార్కండేయనగర్ అడహక్ కమిటీ సభ్యులకు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాలె చంద్రశేఖర్, కో-కన్వీనర్ వీరబత్తిని అనిల్ కుమార్, కోశాధికారి సింగం గంగాధర్, కమిటీ సభ్యులు కుసుమ వినయ్, సిరిపురపు రాజలింగం, బాలె మురళీధర్, వడ్డెపెల్లి శ్రీనివాస్, బాలె సత్యనారాయణ, సింగం భాస్కర్, నందగిరి నర్సయ్య, ఆడెపు జానయ్య, కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్ , మాజీ అధ్యక్షుడు ఆకుబతి శ్రీనివాస్, ఎనిగేటి నరసయ్య, భగవత్ బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ లో పర్యావరణ గణపతితో ఆదర్శంగా మనయూత్ 12 ఏళ్లుగా మట్టి విగ్రహాల ప్రతిష్ట.. ఈసారి చెట్ల సంరక్షణకు వినూత్న సందేశం

**" చెట్లను నాటుదాం.. ప్రకృతిని రక్షిద్దాం " అనే సందేశంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహణ**
**-డాక్టర్ సద్దుల సంతోష్**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని గత 12 సంవత్సరాలుగా మట్టి గణపతులను ప్రతిష్టిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మన యూత్ సభ్యులు ఈ ఏడాది మరింత వినూత్నంగా పర్యావరణ గణపతిని ప్రతిష్టించారు, " చెట్లను నాటుదాం.. ప్రకృతిని రక్షిద్దాం " అనే సందేశంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు, పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు సహజ వనరుల పరిరక్షణ అవశ్యకతను చాటి చెప్పేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సద్దుల సంతోష్ తెలిపారు, గత 12 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్టిస్తూ పర్యావరణహిత ఉత్సవాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు, రసాయనాలు, ప్లాస్టిక్ అప్ పరుస్తూ తయారుచేసిన విగ్రహాల వల్ల నీటి వనరులకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు మట్టి విగ్రహాలని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో ఈ ఏడాది పర్యావరణ గణపతిని ఏర్పాటు చేసి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై ప్రత్యేక సందేశాన్ని అందిస్తున్నామని చెప్పారు, మొక్కలు నాటడం మాత్రమే, సంరక్షణ కూడా ముఖ్యం ప్రస్తుతం పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావలసిన అవసరం ఉందని సద్దుల సంతోష్ అన్నారు, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తొలి అడుగు వేయాలని వాటిని ప్రతి మొక్కను బాధ్యతగా సాంరక్షించి పెద్ద చెట్టుగా పెంచాలని సూచించారు, చెట్లు పెరిగితే స్వచ్ఛమైన గాలి సమృద్ధిగా వర్షాలు ఆరోగ్యమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు, యువత చొరవ అభినందనీయం గణపతి నవరాత్రి ఉత్సవాలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా సామాజిక పర్యావరణ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో కార్యక్రమాలు చేపడుతున్నామని నిర్వాహకులు డాక్టర్ సంతోష్ తెలిపారు, యువత ముందుకు వచ్చి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు, వినాయక ఉత్సవాల్లో భాగంగా పర్యావరణహిత విధానాలను పాటిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతికి హాని కలగకుండా వేడుకలను నిర్వహించాలని కోరారు, " వినాయకుడి ఆశీస్సులతో ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా తీసుకోవాలి ప్రతి ఇంటి పరిసరాల్లో ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించాలి పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలి " అని సద్దుల సంతోష్ పేర్కొన్నారు, మా యూత్ చేపట్టిన ఈ పర్యావరణహిత కార్యక్రమం స్థానికంగా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## సౌదీ అరేబియా రియాద్‌లో సాటా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నా తెలుగు భాషా దినోత్సవం

**"తెలంగాణరవాణాశాఖమంత్రి పొన్నశీప్రభాకర్ ,చొప్పదండి ఎమ్మెల్యే సత్యం కు ఆహ్వానశీపలికిన రాలేకపోయినందుకు తెలుగు ప్రజలు తీవ్ర విచారశీ వ్యక్తం చేశారు"**








ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాట ) ఆధ్వర్యంలో శుక్రవారం రియాద్‌లో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం (టీబీడీ ) సీజన్--5 విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సౌదీ అరేబియాలోని వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు కుటుంబాలు, తెలుగు సంఘాల ప్రతినిధులు, సాంస్కృతిక బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సౌదీ అరేబియాలో ఉన్న ఇండియన్ ఎంబసీ, నుంచి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ కుమార్

సెకండ్ సెక్రటరీ (కన్సులర్ ) తెలుగు భాషా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. సౌదీ అరేబియాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మరియు క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఇండియన్ ఎంబసీ సెకండ్ సెక్రటరీ (కన్సులర్ ) చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.

సాటా వ్యవస్థాపకులు మల్లేశన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందకరమైన విషయమని, విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ, సౌదీ అరేబియాలోని తెలుగు ప్రజలందరూ ఒకే వేదికపై కలిసి తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభకరమైన విషయమన్నారు. తెలుగు భాష కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తిగారినిస్మరించుకుంటూజరుపుకుంటాం ఆయన వ్యావహారిక తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారు. అందుకే ఆయన జయంతి అయిన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మన భాష, సంస్కృతి, సాహిత్యాన్ని స్మరించుకోవడంతో పాటు, తెలుగు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు. విదేశాల్లో జీవిస్తున్న తెలుగు ప్రజలు ఒకరికొకరు అండగా నిలవాలని, కష్టాల్లో ఉన్న వారికి సాధ్యమైనంత సహాయం అందిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని రియాద్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. సౌదీ అరేబియాలో తెలుగు సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సాటా ఉమెన్స్ ప్రెసిడెంట్ శ్రీమతి శర్వాణి విద్యాధరాణి మాట్లాడుతూ, వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు కుటుంబాలు ఇలా ఒకే వేదికపై కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యత, సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ జిద్ద అధ్యక్షులు అంజాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. అంజాద్ ఆలపించిన అందమైన పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, నృత్య ప్రదర్శనలు, ఇతర కళా కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తెలుగు సంప్రదాయ రుచులతో ఏర్పాటు చేసిన విందు భోజనం కూడా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సౌదీ అరేబియాలో ఉన్నప్పటికీ స్వదేశంలో తెలుగు పండుగను జరుపుకున్న అనుభూతి కలిగిందని పలువురు పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.

తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సౌదీ అరేబియాలోని తెలుగు ప్రజల మధ్య ఐక్యత, పరస్పర సహకారం మరింత బలోపేతం చేయడమే సాటా లక్ష్యమని. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన సాటా కోర్ టీమ్, ఆర్గనైజింగ్ టీమ్, వాలంటీర్లు, సాంస్కృతిక బృందాలు, ప్రత్యక్షంగా, పరోక్షంగా శహాయ షహకారాలు అందించిన మరియు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన తెలుగు కుటుంబాలకు, సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ మరియు కోర్ టీం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈనెల 27న రాయికల్ లో గల శ్రీ చెన్నకేశవనాద ఆలయంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుధమని తెలిపిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ నాద ఆలయం లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నాట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామా అని తెలిపారు పర్యాటక రంగం ప్రాధాన్యత ఆర్థిక అభివృద్ధి ఉపాధి కల్పన సాంస్కృతిక మార్పిడి సుస్థిర అభివృద్ధి పర్యాటక అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్ర పై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ పర్యాటక దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు 2026 సంవత్సరానికి డిజిటల్ అజెండా మరియు కృతిమ మేధస్సుతో పర్యటక రంగం పునర్ రూపకల్పన అనే తిమును నిర్వహించినట్లు తెలిపారు ఈ నేపాధ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నాట్లు పేర్కొన్నారు ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై ఈనెల తొమ్మిదిన రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన పర్చువల్ సమావేశంలో తాను పాల్గొన్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపరు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను రాయికల్లోని శ్రీ చెన్నకేశవనాద ఆలయంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు జిల్లాలోని చరిత్రత ఆధ్యాత్మిక సాంస్కృతిక పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ పర్యటకారంగా అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలి



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం ,సెప్టెంబర్,21, 2026

www.trinetnews.com

# రాయికల్ లో అంగడి బజార్ లో బస్ షెల్టర్ నిర్మించాలని, మూత్రశాలలు లేక ప్రజల అవస్థలు పట్టించుకోక చలనాశీ లేని పాలకవర్గం, అధికారులు

**-ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపణ**








**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపించారు

రాయికల్ లో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయంలో పాలకవర్గం ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు అంటున్నారు అంగడి బజార్లు బస్టాండ్ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మున్సిపల్ ఆధీనములు ఉన్నాయి కానీ చలన లేని పాలకవర్గం మరి వారికి ఏం లాభం బస్సు షెల్టర్ నిర్మించాలని ఆయన కోరారు

పట్టణంలో స్మశాన వాటిక ఉంది కానీ రాత్రిపూట లైట్లు లేక చిమ్మ చీకట్లో శవాలను కాలపెట్టడం ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది అయినా అధికారులు కానీ పాలకవర్గం కాని ఏలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని ఆయన తీవ్రంగా ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు రాత్రిపూట వెలుతురు వచ్చే విధంగా హైమాక్స్ లైట్లు బిగించాలని పాలకవర్గానికి అధికారులకు సూచించిన ఆడెపు రాజమౌళి సూచించారు

రాయికల్ చుట్టుపక్కల ఉన్న సుమారు 50 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ వివిధ అవసరాల కోసం రాయికల్ పట్టణానికి వస్తుంటారు. అయితే పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పట్టణంలో పాలకవర్గం ఉన్నాదా లేదా అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు నాయకులు అంటే పనిచేసే విధంగా ఉండాలి కానీ సమయాన్ని వృధాగా పోనివ్వడం వారి విలాసాలకే సమయాన్ని కేటాయిస్తున్నట్టు ఆయన ఆరోపించారు ప్రజలకు అధికారులకు మధ్యవారతిగా ఉండేవారే ప్రజాప్రతినిధులు అలాంటి ప్రజాప్రతినిధులు రాయికల్ పట్టణంలో మాత్రం లేరని చెప్పవచ్చు అనీ రాజమౌళి అన్నారు

అధికారంలోకి వచ్చాము కానీ ప్రజల వాగ్దానాలు మరిచిపోయారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అలాగే మున్సిపల్ అధికారులపై ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు పట్టు కోల్పోయినట్టు స్పష్టంగా ఏర్పడుతుందని అని అన్నారు అలా అయితే అధికారులు పనిచేయలేక పోతారు ఇప్పటికైనా ప్రజాప్రతిని నిధులు అధికారులపై పట్టు సాధించాలని పాలకవర్గానికి హితవు పలికారు

ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, షాపుల యజమానులను లేదా సమీపంలోని ఇళ్ల వారిని మరుగుదొడ్ల కోసం ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు

అదేవిధంగా గాంధీ చౌక్, శివాజీ చౌక్ వంటి ప్రధాన కూడళ్ల వద్ద కూడా ప్రజలకు అందుబాటులో పబ్లిక్ టాయిలెట్లు, మూత్రశాలలు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల కారణంగా ప్రజలు బహిరంగ ప్రదేశాలను ఉపయోగించాల్సి రావడం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల గౌరవానికి సంబంధించిన తీవ్రమైన సమస్య అని పేర్కొన్నారు.

రాయికల్ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బస్టాండ్, గాంధీ చౌక్, శివాజీ చౌక్ తదితర ప్రధాన ప్రాంతాల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆధునిక పబ్లిక్ మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు.

"మున్సిపాలిటీగా పేరు రావడం మాత్రమే అభివృద్ధి కాదు. ప్రజలకు కనీస వసతులు కల్పించినప్పుడే నిజమైన పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన అన్నారు ప్రజలకు ఏ అవసరం ఉన్న నన్ను సపరేట్ చేయని సంప్రదించవచ్చని ఇలాంటి సమస్య ఉన్న తీర్చడానికి సిద్ధంగా ఉన్నాను సమస్యలతో నా వద్దకు రావాలని ఆడెపు రాజమౌళి జిల్లా అధ్యక్షులు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా టెలిఫోన్ నెంబర్ 9550413224 పై సంప్రదించాలని ఆయనకు కోరారు

# జగిత్యాలలోసూర్య నారాయణ స్వామికి నవమి పర్వదినంపురస్కరించు కొని పల్లకి సేవ,మరియు స్వామికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

భానువాసరే భాద్రపద మాసం శుక్ల పక్షంనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి

ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం

సూర్య భగవానుని విశిష్టత ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు

ఈ కార్యక్రమములో

ఫౌండర్ ఒఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్,సహాయ కోశాధికారి గోపి,వడ్లగట్ట శంకర్,భారతాల రాజసాగర్, వోడ్నాల లత,వేముల రాజేష్, తాటిపల్లి ప్రవీణ్,హరీష్,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

లిపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

మడిపల్లి: గ్రామానికి చెందిన వేల్పుల వేణు ప్రసాద్ మృతి చందగా తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు.

అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే ని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.



ఈ కార్యక్రమంలో వారితోపాటు కిష్టాపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మాధవి సంపత్,వెన్నం సోమిరెడ్డి, వల్లంల వెంకటేశ్వర్లు,యర్రం రాజు యాదవ్, మహంకాళి సాయి మల్లు , బొజ్జ బిక్షపతి ,బొజ్జ వెంకటేశ్వర్లు వేల్పుల మంజుల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# రాష్ట్రము లో కొండెక్కి న ఉల్లిగడ్డ -? నేను ఇప్పుడే కొండ దిగనంటుంది!!
# "కన్నీరు తెప్పించుతున్న ఉల్లిగడ్డ"

**రాయికల్ వార్తాలోకం ప్రతినిధి గట్టు లక్ష్మి నరసయ్య సెప్టెంబర్,20**



రాష్ట్రంలో ఉల్లిపాయ ధరలు కొండేక్కి ఇపుడిపుడే కోండ నుంచి క్రిందకు రాను అంటోంది మార్కెట్లో మంచి రకం ఉల్లిపాయలు అదిక ధర లతో కొనుగోలు చేసిన నాసిరకం ఉల్లిపాయలు ఏ మాత్రం ఘాటుగా లేకుండా చప్పగా ఉంటుందని ప్రజలు అశీటున్నారు.

ఉల్లిపాయలు బాగుండకపోయిన అవ్వి సన్న బియ్యం ధరల కు సమానంగా పోటీ పడి ఉల్లిపాయల ధరలు ఏకంగా ఒకే సారి పెరగడంతో జనం ఉల్లిపాయ వాడకం కాస్త తగ్గించేశారు దీంతో ఉల్లిపాయ అమ్మకాలు గణనీయంగా తగ్గింది. దాదాపు నాల్గవ వంతు అమ్మకాలు మాత్రమే జరుగుతున్నాయి. ఢిల్లీలో కిలో ఉల్లి ధర వంద ఇరువై రూపాయల వరకు ధర పలుకుతోంది. అదే సమయంలో ఈ ఉల్లిపాయలు కిలో విజయవాడ నగరములో వంద రూపాయలకు దొరుకుతుంది. అదే సమయంలో ఈ ఉల్లి మన హైదరాబాద్ యందు మార్కెట్లో ఒక కిలో ఎనుబది రూపాయల చొప్పున అమ్ముతున్నారు. మన జగిత్యాల జిల్లాలో మాత్రం ఉల్లిపాయలు 150. నూట యాబది రూపాయల వరకుకిలోనర చొప్పున ఇస్తున్నారు. ఈ సమయంలో ఎర్ర ఉల్లిపాయలు కాస్త ధరలు తక్కువని జనంఎర్ర ఉల్లిపాయలు మార్కెట్ లో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. రైతు బజారు యందు నాసిరకం ఉల్లిపాయలు చాలా తక్కువ ధరకే అనగా కిలో యాబది వరకు లభిస్తోంది. గత సంవత్సరం ఇదే కాలంలో కేవలం పదిహేను నుంచి ఇరవై వరకు మాత్రమే విక్రయాలు జరిపారు. ఈ ఏడాది మాత్రం గత మూడు నెలలు క్రితం వంద రూపాయలకు ఐదు నుంచి ఆరు కిలోల వరకు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి...

**"భారీగా తగ్గిన ఉల్లి దిగుమతి"**

గత నెల రోజుల వరకు హైదరాబాద్ నిజామాబాద్ మార్కెట్ కు అహ్మద్ నగరం.నాసిక్. షోలాపూర్. మరియు కర్నూలు నుంచి ఉల్లిపాయలు ఎక్కువగా దిగుమతి అయ్యిందని గతంలో ప్రతి రోజూ కొన్ని వందల లారీల ద్వారా సరుకులు సక్రమంగా ఇక్కడకు సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేసుకోని ఇక్కడ దిగుమతి చేసుకునే వారు. ప్రస్తుతం ఉల్లి అనుకూలంగా సరకు రవాణా కాక అక్కడ ఉల్లి పంట నష్టం వాటిల్లి కేవలం అహమ్మద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఉల్లిపాయ పంట ఉండగా అక్కడి నుంచి ఉల్లి ఉత్పత్తి లో ఆలస్యం అవడం ద్వారా మంచి రకాల ఉల్లి రావడం లేదని తెలిపారు. ఇతర రాష్ట్రాల లో వరదలు వర్షాలు కురవడంతో ఉల్లి ఉత్పత్తి పడిపోయింది అని అంటున్నారు. మరో నెల నుంచి రెండు నెలల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి..

అందరికీ ప్రతి రోజూ ఉదయం సాయంత్రం అవసరం ఉల్లిపాయలు.

ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఉదయం ఒక కర్రి సాయంత్రానికి కూడా మరో కర్రి మరోటి ఉదయం పూట అల్పాహారం నకు అవసరం అయ్యే ఉల్లిపాయలు వేసి బాగా వంట చేసి తింటారు..చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కూడా మరియు ఇతర ఎలాంటి శుభకార్యం జరిగినా మరి ఇతర కార్యక్రమాలు జరిగిన కూడా ఉల్లిపాయలు అవసరమైన దాని చెప్పొచ్చు..ఉల్లిపాయలు లేని వంటలు అంటూ ఉండదు. అందుకే ఉల్లి ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు.ఉల్లిపాయలు తినడం వల్ల మనుషుల కు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. గుండె ఆరోగ్యం దాని పనితీరు మెరుగ్గా ఉంచి పూర్తిగా రక్త పోటు నియంత్రణకు సహకారం అందిస్తూ జీర్ణ వ్యవస్థ సులభంగా ఉంటుందని రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్ పేక్షన్ రాకుండా ఉండేందుకు సహాయపడే అవకాశం ఉంది..ఉల్లిపాయల ను ఆహారముతో చేర్చుకోవడా వలన చక్కెర స్థాయి అదుపులోకి తెస్తుంది. ప్రముఖ మూగ ఉల్లిపాయ రక్తం ను సహజంగా శుద్ధి చేయడం లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నది అని చెప్తోంది.

# ""జగిత్యాల పట్టణంలో మొదటిసారిగా 1952 మార్కెట్ లో వినాయక మంటపాన్నీ ఏర్పాటు ఆనాటి నుండి ఇప్పటివరకు 75 సంవత్సరాలు పూర్తి""

**జగిత్యాల జిల్లా వార్తాలోకం ప్రతినిధి గట్టు లక్ష్మి నరసయ్య సెప్టెంబర్,20రాయికల్**





జగిత్యాలలో మొట్టమొదటి గణేష్ మండపం ఏర్పాటు చేసిన పద్మశాలి భజన మండలికి శు భాకాంక్షలు తెలిపి వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసిన నాయకులు భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు

ఈ సందర్భంగా నాయకులు చిట్ల గంగాధర్ అక్కినపల్లి కాశీనాథం లు మాట్లాడుతూ జగిత్యాల యే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా గణేష్ మండపాలు లేని కాలంలో జగిత్యాల నుండి వ్యాపార రీత్యా మహారాష్ట్రలోని పూణే బొంబాయి లాంటి ప్రాంతాలకు వెళ్లిన ఆనాటి పద్మశాలి పెద్దలు పద్మశాలి మహారాజా భక్తజన మండలి పేరుతో ఒక సంఘంగా ఏర్పడి మహారాష్ట్రలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న వినాయక మంటపాల ఏర్పాట్ల నుంచి స్ఫూర్తి పొంది జగిత్యాల పట్టణంలో మొట్టమొదటిసారిగా 1952లో మార్కెట్ వెనకాల గల సంధిలో వినాయక మంటపాన్నీ ఏర్పాటు చేశారు. ఆనాటి నుండి ఇప్పటివరకు 75 సంవత్సరాలుగా వారి వారసులు అదే పరంపరను కొనసాగిస్తూ గణేష్ మండపాన్ని అదే ప్రదేశంలో ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఆ రోజుల్లో జగిత్యాల పట్టణంలో తరువాత వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారని ఇలా జగిత్యాల పట్నంలో రెండే వినాయక మండపాలు ఉన్నప్పటికీ రెండు రోజుల నిమర్జనం కార్యక్రమం ఉండేదని రెండో రోజున ఈ పద్మశాలి భక్తజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించే నిమజ్జన కార్యక్రమానికి జగిత్యాల పట్టణంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తరలివచ్చి నిమజ్జన కార్యక్రమాన్ని చూసేవారని అంతటి శోభాయామానంగా ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లతో నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించే వారిని నాయకులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు 22వ వార్డు కౌన్సిలర్ ఆరవ లక్ష్మి సామాజిక సమరసత వేదిక కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం ఉమ్మడి జిల్లా కార్యదర్శి వేముల పోచమల్లు మ్యాన సుధాకర్ కొత్తకొండ బాలన్న పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి చిలుక రాజన్న కె ఆర్ కృష్ణ నాయిని సంజీవరావు కొక్కుల ఆంజనేయులు ఆడెపు జానయ్య నరేందుల శ్రీనివాస్ సిరిపురం గంగారాం ఎడమల వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు

# చుక్క గంగారెడ్డి విజ్ఞప్తికి జిల్లా యంత్రాంగం స్పందన ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసిన జగిత్యాల డిపివో జర్నలిస్టులను అనుమతించాలని ఆదేశాలు

**జి. పి. సమావేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి**

**జగిత్యాల జిల్లా వార్తాలోకం ప్రతినిధి గట్టు లక్ష్మి నరసయ్య సెప్టెంబర్,20 (రాయికల్)**





తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం,జగిత్యాల
-సర్క్యులర్ :-
Scanned with OKEN Scanner

తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక హక్కుల కార్యకర్త చుక్క గంగారెడ్డి ఈనెల 7నజగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో సమర్పించిన విజ్ఞాపనపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుంచి సెప్టెంబర్ 15న ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లాలోని ముగ్గురు డివిజనల్ పంచాయతీ అధికారులకు, 20 మంది మండల పంచాయతీ అధికారులకు, 385 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఈ సర్క్యులర్ ప్రతుల ద్వారా ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామ సభలు, పాలకవర్గ సమావేశాలు, ఇతర అధికారిక సమావేశాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లను అనుమతించాలని ఆ సర్క్యులర్ లో పేర్కొన్నారు. పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సభలు, సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సమావేశాల వివరాలు, మినిట్స్, తీర్మానాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఆ సర్క్యులర్‌లో సూచించారు. తగు పోలీస్ భద్రతా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు.

అలాగే అవసరమైన చోట సిసిటీవి, ఆడియో -- వీడియో రికార్డింగ్, సమావేశాల నిర్వహణలో ప్రజలు, వార్డు సభ్యుల భద్రత, అనధికార వ్యక్తుల ప్రవేశ నియంత్రణ, పోలీస్ అధికారులతో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సహకరించాలని సూచించారు.

ఈ మార్గదర్శకాలను గ్రామ పంచాయతీల స్థాయిలో అమలుచేసి,సంబంధితనివేదికలనుఉన్నతాధికారులక ు సమర్పించాలని మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ప్రజా సమావేశాలు పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టడం పట్ల చుక్క గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా వాణిలో ఇచ్చిన విజ్ఞాపన పత్రం పై స్పందించి ప్రత్యేక సర్క్యులర్ జారీ చేయించిన జిల్లా కలెక్టర్ లకు, జిల్లా ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబ్ నగర్ జిల్లాఅవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ కేటాయింపుల్లో దళిత మహిళకు అన్యాయం జరిగింది.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

న్యాయం చేయాలని బక్కి వేంకటయ్య తెలంగాణ రాష్ట్ర SC,St కమీషన్ కు వినతి పత్రం అందజేసిన, పోలే నరేందర్ పి యు జెఎసి చైర్మన్ తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు,
మహబూబ్‌నగర్ జిల్లాకు గల అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల ఎంపికలో మొత్తం 29 ఏజెన్సీలు ఎంపానెల్ చేయగా, అందులో కేవలం 19 ఏజెన్సీలను మాత్రమే వినియోగించడం జరిగింది. మిగిలిన 10 ఏజెన్సీలను రిజర్వ్‌లో ఉంచినట్లు మా దృష్టికి వచ్చింది. అయితే రిజర్వ్‌లో ఉన్న ఈ ఏజెన్సీల విషయంలో దళిత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా అన్యాయం జరుగుతున్నట్లు తెలుస్తోంది.
స్థానికంగా ఉన్న దళిత మహిళలకు అనుభవం ఉన్నప్పటికీ, వారికి ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా రాజకీయం పరమైన ఒత్తిళ్లతో కొంతమంది వ్యక్తులకు మాత్రమే కాంట్రాక్టులు కేటాయించినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి, దళిత మహిళలకు న్యాయం చేయాలని మనవి చేస్తున్నాము.
దళిత మహిళలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు. వారికి ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. కానీ అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కేటాయింపుల్లో దళిత మహిళలకు అన్యాయం జరిగితే అది సామాజిక న్యాయానికి విరుద్ధం. కాబట్టి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన దళిత మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అనేక మంది దళిత మహిళలు ఈ అన్యాయంతో నిరాశకు గురవుతున్నారు. వారికి తక్షణమే న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కేటాయింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము.
ఈ యొక్క కార్యక్రమంలో పోలే నరేందర్ పి యు జెఎసి చైర్మన్ తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాక్



వ్యవస్థాపకులు గడ్డం రాజు బి స్ ఫ్ ఐ స్టేట్ సెక్రటరీ, నరేందర్ బి సి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు, దళిత సంఘం విజయ్,వినయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రేసులో సీపీఐ తరపున ఆ న్యాయవాదేనా?

**సీపీఐ తరపున బరిలోకి దిగే యోచనపై రాజకీయ వర్గాల్లో చర్చ.**
**న్యాయవాదిగా, ప్రజా సమస్యలపై పోరాటాలతో గుర్తింపు పొందిన వ్యక్తి**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది.
ఈ నేపథ్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి, రాష్ట్రజిల్లా స్థాయి నాయకుడు,ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు పేరుపై పార్టీ శ్రేణుల్లో చర్చలు జరుగుతున్నట్లు పూర్తి సమాచారం.
న్యాయవాద వృత్తితో పాటు ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పౌర సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడం ద్వారా జూనెబోయిన శ్రీనివాసరావు స్థానికంగా గుర్తింపు పొందారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వాటిపై నిరంతరం



ప్రశ్నించడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన అంశాలుగా వారు పేర్కొంటున్నారు.చైర్మన్ పదవిపై ఆసక్తిమున్సిపల్ చైర్మన్ పదవికి సిపిఐ తరపున శ్రీనివాసరావు పోటీ చేసే అవకాశం ఉందన్న చర్చ నేపథ్యంలో స్థానిక రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయన్నది ఆసక్తికరంగా మారింది.
అభిమానుల్లో కొత్తచర్చజూనెబోయిన శ్రీనివాసరావుకు వివిధ సామాజిక వర్గాల్లో బలమైన పరిచయాలు, ప్రజా సమస్యలపై పనిచేసిన అనుభవం ఉన్నందున ఆయన అభ్యర్థిత్వంపై విస్తృత చర్చ జరుగుతుంది.బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలు, ఓసీ వర్గాలకు చెందిన ప్రజలతోనూ ఆయనకు ఉన్న వ్యక్తిగత పరిచయాలు రాజకీయంగా ఉపయోగపడవచ్చని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు.
ప్రజలు కోరుకునేది ఎవరు?
మున్సిపల్ చైర్మన్ అంటే కేవలం రాజకీయ పదవి మాత్రమే కాదని, పట్టణ అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పట్టణ ప్రణాళిక వంటి అనేక అంశాలపై నిర్ణయాలు తీసుకునే కీలక బాధ్యత అని ప్రజలు గుర్తు చేస్తున్నారు.
అందుకే ఈసారి "ఎవరు చైర్మన్ అవుతారు?" అనే ప్రశ్నతో పాటు "పట్టణ సమస్యలను ఎవరు సమర్థవంతంగా పరిష్కరిస్తారు?" అనే ప్రశ్న కూడా ప్రజల్లో చర్చకు వస్తోంది.
దీని నిమిత్తం జూనెబోయిన శ్రీనివాసరావు అభ్యర్థిత్వం ఖరారైతే, జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల రాజకీయ సమీకరణాల్లో మార్పు తీసుకువస్తుందన్నది వేచి చూడాల్సిందే.

# బీడీలు చుట్టే మహిళా కార్మికురాళ్లకు కొత్తగా పింఛన్ ఇవ్వరా అనీ ప్రశ్నించిన బిఆర్ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

రాష్ట్రములో దోపిడి ప్రభుత్వం నడుస్తుందని అన్ని అబద్ధాలేనని ఎంతో కష్టపడుతూన్నా బీడీ కార్మికులకు పింఛన్లు కొత్త వారికి ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డి ఆరోపించారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఇటిక్యాల రోడ్ లో గల గౌడ సంఘం ఎదురుగా సర్దర్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాశీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జీవన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడాడు ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీ కావాలి కానీ అన్ని అబద్ధాలు చెప్పడం ప్రతి మహిళకు 2500 ఫీశీచన్ ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని ఇలాంటి అబద్ధాలు అడుతు ప్రభుత్వ కొనసాగుతున్నారని ఆరోపించారు
తెలంగాణ తెచ్చింది!! కెసిఆర్ పరిపాలనలో ఎంతో సంతోషంగా ప్రజలు ఉన్నారని రైతులకు రైతు భరోసా 15000 ఇస్తానని ఇంతవరకు కేవలం 12000 మాత్రమే ఇస్తున్నాడని సి కూడా అది కూడా రైతులకు రెండు రెండుసార్లు రైతు భరోసా ఇవ్వలేదని అరోపించారు
ఈ సందర్భంగా రాయికల్ గౌడ సంఘ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్ మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అలాగే జగిత్యాల జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ మునిసిపల్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి లకు శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్
అలాగే విగ్రహధాత వేముల ప్రభాకర్ జీవన్ రెడ్డి, దావ వసంత సురేష్, తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డిలకు సాల్వతొ సత్కరించారు ఈ సందర్భంగా వేముల ప్రభాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నా భార్య చంద్రభాగా జ్ఞాపకార్థం పెట్టడం జరిగిందని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మునిసిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్,వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు అనిల్ కుమార్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మహేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జగిత్యాల లో గణేష్ నవరాత్రి వేడుకల్లో శ్రీరాంనగర్‌లో భక్తులతో కలిసి పలు పూజల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాళ జ్యోతి లక్ష్మణ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:)**

జగిత్యాల పట్టణంలోని శ్రీరాంనగర్‌లో శివతనయ భక్త బృందం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, కుంకుమపువ్వు పూజ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆడువాల జ్యోతి లక్ష్మణ్, అనంతరం భక్తులతో కలిసి కుంకుమపువ్వు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకల్లో పాల్గొని భక్తులతో మమేకమై, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు ప్రోత్సాహాన్ని అందించారు అలాగే గణేష్ నవరాత్రి వేడుకల్లో భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి అరవింద్ నగర్ లో రావణ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి వేడుకల్లో అడివాల జ్యోతి లక్ష్మన్ పాల్గొని స్వామివారి దర్శించుకుని



అనంతరం నలభై వార్డు మూచి బజార్లో భగత్ సింగ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపన్ని సందర్శిచి ప్రత్యేక పూజలు చేశారు అదేవిధంగా జగిత్యాల పట్టణంలోని 41 రైజింగ్ గైస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద పూజలు చేసి నా అడవల జ్యోతి లక్ష్మమన్ పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యత సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు యువత ఆధ్వర్యంలో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు ఈ సందర్భంగా శ్రీరాంనగర్ వాసులు, శివతనయ భక్త బృందం సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొడ్ల జగదీశ్, భగవత్ బాంధవులు భక్తులు, మహిళలు, యువత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే సౌండ్‌పై పోలీసుల సూచనలు





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు, డీజే నిర్వాహకులు, పండుగలు మరియు ఇతర కార్యక్రమాల నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా తెలియజేయడమైనది.
ముఖ్యంగా ఆసుపత్రులు, పాఠశాలలు మరియు ఇతర సున్నిత ప్రాంతాలకు సమీపంలో డీజే సౌండ్‌ను పూర్తిగా నియంత్రించాలి. ఆయా ప్రాంతాలకు కనీసం 50 మీటర్ల పరిధిలో అధిక శబ్దంతో డీజేలు నిర్వహించకుండా, శబ్ద తీవ్రతను పూర్తిగా తగ్గించుకోవాలి.ప్రజలకు, విద్యార్థులకు, రోగులకు మరియు వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పోలీసుల సూచనలను ఉల్లంఘించినట్లయితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయి.
ఈ విషయాన్ని పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేస్తూ, అందరూ పోలీసులకు సహకరించవలసిందిగా కోరడమైనది.
పెనుగంచిప్రోలు పోలీస్
ఎన్టీఆర్ జిల్లా. ఎస్సై కే అర్జున్

# వెల్దండలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శ్రీరామ్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేయించమని తెలిపారు.
ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల విద్యుత్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుతుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కోసం



ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్సమోని శ్రీనివాస్, నాయకులు క్యాసరాపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, బాలరాజ్, ఎస్, శేఖర్ , ముదిగొండ రమేష్,పి దేవేందర్, యాదయ్య, సంతోష్ కుమార్, లేన్మన్ లక్ష్మణ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ వడ్డెర కాలనీలో విగ్నేశ్వర స్వామి మంటపం వద్ద సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు అన్న ప్రసాదం





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్ ఒడ్డెర కాలనిలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వర స్వామి మంటపం వద్ద శనివారం మహిళలు సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. స్త్రీ సౌభాగ్యాల చిహ్నం కుంకుమ అని హిందూ ధర్మం లో కుంకుమ ధరించడం వల్ల దృష్టి దోషాలు తొలగిపోయి సుఖసంతోషాలు చేకూరుతాయని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వివరించారు
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అల్లెపు రవి,ఆలకుంట భీమయ్య,చెల్ల చంద్రయ్య బోదాసు శంకర్,సూర రాజు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

# జగ్గయ్యపేటలో సర్వీస్ ఇనాం భూ బాధితుల క్షోభా యాత్ర



**ఎన్టీఆర్ సర్కిల్ వరసిద్ధి వినాయక మందిరం నుంచి బలుసుపాడు రోడ్డు పాత వెంకటేశ్వర స్వామి గుడి వరకు వెనక్కి నడుస్తూ వినూత్న నిరసన**
**ప్రారంభించిన జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

జగ్గయ్యపేటలో సర్వీస్ ఈనాం భూ బాధితులు శనివారం వినూత్నంగా క్షోభాయాత్ర యాత్రను నిర్వహించారు.
పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న వరసిద్ధి వినాయక స్వామి మందిరం నుంచి బలుసుపాడు లోని స్వయం వ్యక్త (పాత) వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు వెనక్కి నడుస్తూ వినూత్నంగా క్షోభాయాత్ర నిర్వహించారు.
ఈ యాత్రను జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల



సీతమ్మ నల్ల జెండా ఊపి ప్రారంభించారు. యాత్ర మెయిన్ రోడ్డు నుండి గుడి వరకు సాగింది. తొలుత వరసిద్ధి వినాయక స్వామి వారికి, యాత్ర ముగింపులో వెంకటేశ్వర స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ప్రభుత్వం 2013లో చట్టం చేసి 1956 నుంచి అమలు చేస్తూ లక్షలాది మందిని ప్రభుత్వం బలవంతంగా తిరోగమనంలోకి నెట్టివేసిందని రాష్ట్ర సర్వీస్ ఇనాం భూ బాధితుల సంఘం ప్రతినిధులు చింతపల్లి ప్రసాద్ యలవర్తి అచ్యుతరామయ్య, గద్దె సుధీర్, నూకల బాలకృష్ణ వరగాని సుదాకర్ లు విమర్శించారు. 16/2013 చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని 1956 ఇనాం ఆబాలిషన్ యాక్ట్ ను పునరుద్ధరించాలని వారు స్వామిని ప్రార్థించి, తమ భూములపై నిషేధం ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించమని వేడుకున్నారు.

# వినాయక చవితి వేడుకల్లో అన్నదానం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20::**

సెప్టెంబర్ 19న మధ్యాహ్నం ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం సమీపంలోని మేధా హౌసింగ్ కాలనీవాసుల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కాలనీవాసులను పలువురు అభినందించారు.



# పాలన చేతగాక...రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ హై

# కోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు..

**పార్టీ ఫిరాయింపుల సూత్రధారి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు..**
**మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి.**





త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా తొలి చైర్పర్సన్ దావసంతసురేష్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
ఎల్ నినో ప్రభావంతో దుర్భిక్ష పరిస్థితుల్లో నీరు ఎలా అందించాలని అని ఆలోచించకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.
అన్నారం సుందిల్ల పంపు హౌస్ లు రాష్ట్రప్రభుత్వంఉపయోగించుకోవచ్చు అని ఎన్ డి ఎస్ ఏ పేర్కొంది.
తెలంగాణ ను కరువు నుండి కాపాడే అవకాశం ఉన్నప్పటికీ, కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీరిస్తే కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని భేషజాలకు పోయి పంపు ఆన్ చేయడం లేదు.కేసీఆర్ విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు చేసి, వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫర చేశారని, రేవంత్ రెడ్డి ఎందుకు సరఫరా చేయడం లేదు.. ఇది మీ చేతగాని పాలన కాదా..అని నిలదీశారు.
ప్రధాన ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపి, కనీసం రైతులను ఏవిదంగా ఆదుకోవాలనే తీర్మానం చెయ్యలేదు. నాగేందర్ పై వేటు పడబోతుంది అని ముందే ఊహించింది.. ఒక పార్టీ బీ ఫారం నుండి గెలిచి మరో పార్టీ బీ ఫారం పై పోటీ చేసిన నాగేందర్ పై వేటు చర్చకు రాకుండా కెసిఆర్ భూమి పాలిటిక్స్ చేస్తున్నారు.
కేసీఆర్ ఫామ్ హౌస్ కు కిలోమీటర్ దూరం లో భూమి కబ్జా చేసుకున్నారంటూ రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా కెసిఆర్ పై బట్ట కాల్చి మీదేస్తున్నారు.
కేసీఆర్ కు ఉన్నది కేవలం 67 ఎకరాలు మాత్రమే..
రేవంత్ రెడ్డి కుటుంబానికి వందల ఎకరాలు ఉన్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 200 మంది దళితులకు అసైన్డ్ భూములు ఇచ్చారు. అందరికీ పాసు బుక్కులు, విద్యుత్ కనెక్షన్, రైతు బంధు పొందుతున్నారు.
రేవంత్ రెడ్డి మీ అసమర్థ పాలన..రాష్ట్రానికి శాపంగా మారింది.. ఆరు గ్యారంటీల హామీలు అమలు లో వైఫల్యం..దానం నాగేందర్ రెడ్డి పై హై కోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు..జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్ రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్న అంటావు కదా...మల్లికార్జున ఖర్గే తో కూడా పని చేస్తున్నావా..గాంధీ భవన్ ముఖ్యమంత్రి కార్యాలయమా..గాంధీ భవన్ కు ఎలా వెళ్ళావో చెప్పాలి..రైతుల సమస్యలు చర్చకు రాకుండా.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు..
ఎన్నికల్లో పేర్కొన్న ఆస్తులకన్నా ఎక్కువ ఉంటే తీసుకోవాలి అని కేటీఆర్ సవాలు విసురారని గుర్తు చేశారు.పార్టీ ఫిరాయింపులకు స్క్రీన్ ప్లే డైరెక్షన్ అంతా.. రేవంత్ రెడ్డి యే..రేవంత్ రెడ్డి ఎప్పుడూ అర్ధరాత్రి కండువాలు కప్పుతారు..అని ఎదేవ చేశారు.రాజ్యంగా పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పై ఏ మాత్రం గౌరవం ఉన్నా ముఖ్యమంత్రి పదవి నుండి రేవంత్ రెడ్డిని తొలగించాలి..
రాజ్యాంగానికి విరుద్ధంగా పార్టీ ఫిరాయింపులు చేస్తు రేవంత్ రెడ్డికాంగ్రెస్ పార్టీని సంద్రంలో కలిపారు.
రాగ ద్వేషాలకు అతీతంగా ప్రమాణం చేసినా ముఖ్యమంత్రి పార్టీ ఫిరాయింపులు చేసిన రేవంత్ రెడ్డి నీ తక్షణమే తొలగించాలి.
రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు.కూతురు వ్యాఖ్యలకు కొండ సురేఖను మంత్రి పదవిని నుండి తొలగించారు.ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేసినరేవంత్ రెడ్డి నైతికంగా పదవిలో కొనసాగే హక్కు లేదు..
కేసీఆర్ ప్రాణాన్ని ఫణంగా పెట్టిన కెసిఆర్ పై రేవంత్ ఆరోపణలు చేస్తు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.
రేవంత్ రెడ్డి కి ఎద్దు తెలియదు.. ఎవుసం తెలియదు..నేను రైతును కాదు..భూముల బ్యారగాన్ని అని రేవంత్ రెడ్డి యే స్వయంగా చెప్పారు.
ఎల్ నినో ప్రభావం నుండి రైతులను ఆదుకునేందుకు కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని తరలించాలి..
నిర్దిష్ట సమయాల్లో విద్యుత్ సరఫరా చేయాలి.
అలాగే దావా వసంత సురేష్ మాట్లాడుతూ..
ఆరు గ్యారంటీల హామీల అమలు లో వైఫల్యం చెందాడు. రేవంత్ రెడ్డి పాలన చేతగాక కేసీఆర్ మీద బురద జల్లు తున్నారు.
రేవంత్ రెడ్డినీ పదవి తీసేవారు లేకున్న కేసీఆర్ అంటే భయం.సోషల్ మీడియా చిన్న పోస్ట్ చేసిన అరెస్టు చేయిస్తున్నారు.కేసీఆర్ కు వెయ్యి ఎకరాలు ఉంది అని చెప్పి అసెంబ్లీ సాక్షిగా 67 ఎకరాలు ఉందన్న.. రేవంత్ రెడ్డి నీది నోరేనా..చావు నోట్లో పెట్టీ తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్.రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తే ప్రజలు నమ్మారు.
ముఖ్యమంత్రి స్థాయి కి తగిన విధంగా మాట్లాడాలి.. అబద్ధపు మాటలు మాట్లాడటం బంధు చెయ్యాలి. పాలన చేతగాకపోతే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.

# భైంసా పట్టణంలో ఆకట్టుకుంటున్న గణపతి మండపం..!

**గోవర్ధనగిరి రూపంలో శ్రీ గణేష్ అలంకరణ**
**భక్తి.. కళాత్మకత.. సృజనాత్మకతల సమ్మేళనంగా ఆకట్టుకుంటున్న మండలి**

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
భైంసా పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో,అంగరంగవైభవంగాకొనసాగుతున్నాయి. పట్టణంలోని ప్రతి గల్లీలోనూ భక్తి పారవశ్యం వెల్లివిరుస్తుండగా, పలు గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసిన వినూత్న అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అందులో శ్రీ సంత్ రవిదాస్ గణేష్ మండలి, మోచి గల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.
భక్తి, కళాత్మకత, సృజనాత్మకతకు అద్దం పట్టేలా ఈ ఏడాది వినూత్న రీతిలో గోవర్ధనగిరి స్ఫూర్తితో గణేష్ అలంకరణను రూపొందించారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు చిటికెన వేలితో గోవర్ధనగిరిని ఎత్తి గోకుల ప్రజలను, గోవులను కాపాడిన పురాణ ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లుగా మండపాన్ని తీర్చిదిద్దారు. మండపంలోకి అడుగుపెడితే గోకులంలో అడుగుపెట్టిన అనుభూతి కలుగుతోందని భక్తులు అంటున్నారు.
గోవర్ధనగిరిని తలపించేలా ఎత్తైన కొండలు, పచ్చని ప్రకృతి, పశువుల మందలు, ఆవులు, చిన్న చిన్న గుడిసెలు, పురాతన దేవాలయాలు, జలపాతాలు, సెలయేళ్ల అందాలను అద్భుతంగా ప్రతిబింబించేలా మండపాన్ని రూపొందించారు. ప్రకృతి సిద్ధమైన వాతావరణాన్ని తలపించేలా రంగురంగుల లైటింగ్, పూల అలంకరణతో మండపం కనువిందు చేస్తోంది. రాత్రి వేళల్లో ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో మండపం మరింత శోభాయమానంగా కనిపిస్తోంది.
భక్తి, సంప్రదాయం, కళాత్మకతను సమన్వయం చేసిన ఈ అలంకరణ భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు యువత పెద్ద సంఖ్యలో తరలివస్తోంది.
గణేష్ ఉత్సవాల ద్వారా భారతీయ సంస్కృతి, పురాణ వైభవాన్ని నేటి తరం యువతకు, ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక అలంకరణను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కేవలం పూజలకే పరిమితం కాకుండా పురాణాల్లోని ధర్మ సందేశాన్ని, ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.
"భక్తికి సృజనాత్మకత తోడైతే.. ప్రతి పండుగ ఒక మధుర జ్ఞాపకంగా నిలుస్తుంది" అనే సందేశాన్ని ఈ అలంకరణ ప్రతిబింబిస్తోంది.
మండలి సభ్యులు, యువత, స్థానికుల సహకారంతో అనేక రోజుల శ్రమతో, అంకితభావంతో అలంకరణను పూర్తి చేసినట్లు మండలి అధ్యక్షులు భోజారం తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, తాగునీటి వసతి కల్పించామని పేర్కొన్నారు.



ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
భక్తి భావంతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కళ్లముందు ఆవిష్కరిస్తున్న ఈ ప్రత్యేక మండపాన్ని చూసేందుకు భైంసా పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో ఈ మండపం భైంసా పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.
స్థలం: శ్రీ సంత్ రవిదాస్ గణేష్ మండలి, మోచి గల్లి, భైంసా
అధ్యక్షులు: భోజారం

# ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలి

# రవాణా శాఖ అధికారుల అవగాహన






త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
మహబూబాబాద్ (సెప్టెంబర్ 19)జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ ఆదేశాల మేరకు బయ్యారం మండలంతో పాటు మహబూబాబాద్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించారు.
రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్ల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు.ఆటో డ్రైవర్లు ప్రమాద హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లు తదితరాలను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద తప్పనిసరిగా వాహనాన్ని నిలిపివేయాలని, గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పుడు మాత్రమే ముందుకు వెళ్లాలని, ఆరెంజ్ సిగ్నల్ వద్ద అప్రమత్తంగా ఉండాలని వివరించారు.
అలాగే రోడ్డు డిజైన్‌ను గమనిస్తూ ప్రమాదకరమైన మూల మలుపులు, కూడళ్లు, ఇరుకైన రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల సమీపంలో వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడింగ్ చేయకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాన్ని నడపాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపరాదని అధికారులు స్పష్టం చేశారు.
అలాగే డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.
ప్రతి ఆటోకు చెల్లుబాటు అయ్యే పర్మిట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.
వాహనాన్ని రోడ్డుపైకి తీసుకెళ్లే ముందు బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్, రిఫ్లెక్టర్లు తదితరాలను పరిశీలించుకోవాలని సూచించారు.
ప్రత్యేకంగా రాత్రి వేళల్లో వాహనం కనిపించేలా రిఫ్లెక్టర్లు, లైట్లు సక్రమంగా ఉండాలని, వాహనంలో సాంకేతిక లోపాలు ఉంటే వాటిని సరిచేసిన తర్వాతే రోడ్డుపై నడపాలని అధికారులు సూచించారు.
ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో రోడ్డు మధ్యలో కాకుండా సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.
ఆటో డ్రైవర్లు తమ భద్రతతో పాటు ప్రయాణికులు, పాదచారులు, ఇతర వాహనదారుల భద్రతను కూడా బాధ్యతగా భావించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖాసీం సాహెబ్, ఏ ఎం వి ఐ వెంకట్ రెడ్డి, ఏ ఎం వి అపాల్గొని ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు.

# అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం

# అందజేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ.



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
ఆలూరు నియోజకవర్గం లో వర్షాభావ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులను ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో కారణంగా ఏర్పడిన కరువును అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ఉచిత విత్తనాలు అందించాలని కోరారు. అదేవిధంగా పత్తికొండ సిఐ జయన్న విశాలాంధ్ర పాత్రికేయుడిపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడి పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి బయటకి గెలిపించిన సంఘటన జరిగినది కావున తక్షణం ఆ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విలేకరుల భద్రతకు చట్ట సవరణలు చేయాలని ఆయన ముఖ్యమంత్రి వివరించారు. సమాజానికి దేశంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను మరియు ఇతర విషయాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పట్టణ ప్రజలకు తెలియజేసే ఏకైక వార్త వాణి ఏదైనా ఉంది అంటే అది పాత్రికేయ మిత్రులని మీడియా మిత్రులకు తెలియజేస్తూ వారిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది మీడియా పాత్రికేయ మిత్రులకు భద్రత కల్పించాలని ఆయన ముఖ్యమంత్రి కి తెలియజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి తక్షణం పాత్రికేయ మిత్రులకు ఆసరాగా ఉండే విధంగా సహాయపడతామని అదేవిధంగా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేసినట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి కాకా రామకృష్ణ చరవాణి ద్వారా తెలియజేశారు.

# నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ల బాగోతం - కలెక్టర్ కు ఫిర్యాదు.

# విచారణకు ఆదేశించాలని కాడే పాగు అశోక్ వినతి



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
వనపర్తి జిల్లా లో ఆత్మకూరు, అమరచింత, ఖానాపూర్ ప్రాంతాల్లో బీసీ–బి కులానికి చెందిన కురువలు నకిలీ ఎస్సీ సర్టిఫికెట్లు సృష్టించి దళితుల రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారని, వారిపై విచారణ చేపట్టాలని దళిత సీనియర్ జర్నలిస్ట్ కాడే పాగు అశోక్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలో మాదాసి కురువలు లేరని గతంలోనే కలెక్టర్ నివేదిక ఇచ్చారని, ఇప్పుడు అక్రమంగా సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాలు, ఎంబీబీఎస్ సీట్లు పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఆత్మకూరు వైభవ్ షాపు యజమాని బెన్న వెంకట సుధీర్ పిల్లలు ఇద్దరు నకిలీ పత్రాలతో ఎంబీబీఎస్ సీట్లు పొందారని ఫిర్యాదులో ఉంది. కొడుకు బి.మణికంఠ ఉస్మానియా మెడికల్ కాలేజీలో 2018–19లో సీటు పొంది ప్రస్తుతం ప్రాక్టీస్ చేస్తున్నాడు. కూతురు బెన్న రమ్య (రోల్ నెం: 4201103866, ర్యాంక్ 92328) 2020–21లో మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందింది. అలాగే రాగే దైవదీనం కూతురు రాగే సాహితి (రోల్ నెం: 4208030393) 2024–25లో మహేశ్వరం వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ లో చేరిందని పేర్కొన్నారు.
అమరచింత: ఖానాపూర్ గ్రామానికి చెందిన కోట్ల తిరుపతయ్య కుటుంబం బోగస్ సర్టిఫికెట్లతో నలుగురికి MBBS సీట్లు ఇప్పించుకుందని ఆరోపణ. తిరుపతయ్య కూతురు పుష్ప పంచాయతీ సెక్రటరీగా, కొడుకు వంశీ పంచాయతీరాజ్‌శాఖ గా జూరాల ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. వీరి బంధువులైన హర్షిత D/o GK రాములు, ప్రవీణ్ S/o కోట్ల సతీష్, స్రవంతి D/o కుర్వ బోలెమసన్న, సాయి వర్షిత D/o GB శ్రీనివాసులు నలుగురూ మాదిగ సర్టిఫికెట్ పై MBBS సీట్లు పొందారని ఫిర్యాదులో ఉంది.

# నిర్మల్ పోలీస్‌డ మీ పోలీస్‌వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ముందస్తు దృష్టి..

# తెల్లవారుజామున ఘాట్‌లను పరిశీలించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్

**ఘాట్‌ల వద్ద భద్రత, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు కీలక సూచనలు**





త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు తెల్లవారుజామున జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ నిమజ్జన ఘాట్‌లను సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ, నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.
శోభాయాత్రలు సాగే మార్గాల్లో ట్రాఫిక్ సజావుగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ఘాట్‌ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు, బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం





త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:
మణుగూరు:అన్నారం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని సీడీపీఓ సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.అలాగే 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం,ఆరోగ్య పరిరక్షణపై తల్లిదండ్రులకు వివరించారు.
06 సంవత్సరాల పిల్లల ఆరోగ్య సమస్యలు,తక్కువ బరువు ఉన్న పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య సూత్రాలు మరియు ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక,మానసిక ఎదుగుదలకు సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భద్రిమ్మ,అంగన్వాడీ టీచర్ సీహెచ్.కళావతి,ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి,జయమ్మ మరియు గోవిందమ్మ,నాగేంద్రమ్మతోపాటుతల్లులు,గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి చరిత్ర మరియు స్థల పురాణం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

స్థల పురాణం - యదమహర్షి తపస్సు: త్రేతాపు యుగంలో ఋష్యశృంగ మహర్షి కుమారుడైన యద మహర్షి అనే గొప్ప ముని అంజనేయ స్వామి అనుగ్రహంతో ఈ కొండపై ఒక గుహలో శ్రీ మహావిష్ణువు కోసం తీవ్రమైన తపస్సు ఆచరించాడు.

పంచ నరసింహ రూపాలు: యద మహర్షి భక్తికి మెచ్చిన శ్రీ మహావిష్ణువు ఉగ్రరూపుడైన నరసింహ స్వామిగా ప్రత్యక్షమయ్యాడు. అయితే ఆ ఉగ్రతను తట్టుకోలేకపోవడంతో, స్వామివారు వేర్వేరు సమయాల్లో ఐదు రూపాల్లో దర్శనమిచ్చారు. అవే:జ్వాలా నరసింహ స్వామి,యోగానంద నరసింహ స్వామి,ఉగ్ర నరసింహ స్వామి,గండభేరుండ నరసింహ స్వామి,లక్ష్మీ నరసింహ స్వామి,ఇలా ఐదు రూపాలు వెలసిన క్షేత్రం కావడంతో దీనిని "పంచ నరసింహ క్షేత్రం" అని పిలుస్తారు.క్షేత్ర నామకరణం: మహర్షి తపస్సుకు ప్రసన్నుడైన స్వామివారు ఈ కొండపై శాశ్వతంగా కొలువుంటానని మాటిచ్చారు. ఆ మహర్షి పేరు మీదుగా ఈ కొండను "యాదగిరి"



(యాదాద్రి) అని పిలవడం ప్రారంభమైంది.

వైద్య నరసింహుడిగా కొంగుబంగారం: ఇక్కడ స్వామివారు కేవలం దేవుడిగానే కాకుండా రోగాలను నివారించే వైద్యుడిగా (వైద్య నరసింహ) భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు. మానసిక రుగ్మతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటే స్వస్థత చేకూరుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# సూపర్ ఎల్నినో.. దేశంలో ప్రమాదకర వాతావరణం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

శాస్త్రవేత్తల ఆందోళన: రాబోయే రోజుల్లో భారతదేశంలో వాతావరణ పరిస్థితులు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శక్తివంతమైన ఎల్నినో: 2026-27లో ఎల్నినో సాధారణం కన్నా శక్తివంతంగా ఉండొచ్చని, ఇది దేశంలోని అడవులు, నదులు, సముద్రాలు, పర్వతాలు, వన్యప్రాణులపై తీవ్ర ప్రభావం చూపొచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

వేడి, పొడి వాతావరణం: 2026 నవంబర్ నుంచి వచ్చే ఏడాది వరకు భారత్‌లోని అనేక ప్రాంతాల్లో సాధారణం కన్నా వేడి, పొడి వాతావరణం ఉండే అవకాశం ఉంది.

# నడిరోడ్డుపై కొండచిలువ కలకలం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

సంచారం: వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో కొండచిలువ సంచారం స్థానికులను భయాందోళనకు గురి చేసింది.

ప్రత్యక్ష సాక్ష్యం: దమ్మన్నపేట నుంచి బండౌతపురం వెళ్లే రహదారిపై 5 అడుగులకు పైగా పొడవున్న కొండచిలువ వాహనదారుల కంటపడింది. దీంతో వారు ఈ దృశ్యాలను ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు.

స్థానికుల ఆందోళన: ఇటీవల ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై కూడా కొండచిలువ



కనిపించినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# యూపీఎస్సీ ఈఎస్ఈ 2027 నోటిఫికేషన్ విడుదల




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

నోటిఫికేషన్ వివరాలు: కేంద్ర ప్రభుత్వంలోని గ్రూప్-ఏ, గ్రూప్-బీ ఇంజనీరింగ్ సర్వీసెస్ పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) 'ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్' (ఈఎస్ఈ) 2027 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ & టెలికమ్యూనికేషన్స్ విభాగాలలో మొత్తం 480 ఖాళీలు ఉన్నట్లు ఈ ప్రకటనలో వెల్లడించారు.

అర్హతలు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సంబంధిత ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దీనికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



**- రెస్ట్ హౌస్ రోడ్డులో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దైవారాధన మించి భక్తిభావం మరొకటి లేదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద శ్రీవరసిద్ధి వినాయక చవితి 4వ వార్షిక మహోత్సవంలో భాగంగా రాక్ స్టార్ యూత్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మహా నివేదనకు హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, బీజేపీ పట్టణ పడమర విభాగం అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద్ రావు, రాక్ స్టార్ యూత్ సభ్యులు కొక్కిరి వంశీ, విజ్జురోతి నవీన్, కాసరపు సురేష్, అడపా లోకేష్, బొబ్బిలి ధనుష్, యిరసాల బ్రదర్స్, హితేష్, సాయి, రామ్ ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:




కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు: దేశీయ వంటగ్యాస్ (ఎల్పీజీ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాయితీ ధరపై వంటగ్యాస్ సిలిండర్లను పొందేందుకు 2026 అక్టోబర్ 1 నాటికి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (బీఏఏ) ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది.

ప్రధాన ఉద్దేశం: అర్హులైన కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, గృహ అవసరాల సిలిండర్లు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అక్రమంగా మళ్లకుండా నిరోధించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.

# కవిత, జనసేన మధ్య సోషల్ మీడియా మాటల యుద్ధం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

మాటల యుద్ధం: తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవితకు చెందిన తెలంగాణ రక్షణ సమితి, జనసేన తెలంగాణ విభాగం మధ్య సోషల్ మీడియాలో తీవ్రమైన మాటల యుద్ధం జరుగుతోంది.

ఆరోపణలు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ రక్షణ సమితి వ్యంగ్యంగా విమర్శలు గుప్పించడంతో పాటు, ఆయన భూమి చెరువు పరిధిలో ఉందని ఆరోపించింది.

ప్రతిస్పందన: దీనికి ప్రతిస్పందనగా జనసేన, కవిత ఆస్తులపై ప్రశ్నలు సంధిస్తూ కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించింది.

# ఆర్టీసీ బస్సులో నిమజ్జనానికి బయల్దేరినగణపయ్య(వైరల్‌వీడియో)

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:



విభిన్నప్రయాణం:హైదరాబాదులోనిముషీరాబాద్ డిపో నుంచి శ్రీశైలానికి బయలుదేరిన ఒక ఆర్టీసీ స్పెషల్ బస్సులో వినాయక నిమజ్జనానికి విగ్రహాలను తీసుకెళ్లడం భక్తులకు కొత్త అనుభూతినిచ్చింది.

ఖర్చులు, ఇబ్బందులకు చెక్: సాధారణంగా లారీలు, ట్రాక్టర్లలో విగ్రహాలను తరలించే క్రమంలో ఖర్చు, ఇబ్బందులు ఉంటాయని భావించిన భక్తులు, ఈసారి ఆర్టీసీ బస్సులోనే గణపయ్యను సీట్లలో కూర్చోబెట్టి భక్తిశ్రద్ధలతో శ్రీశైలం వరకు తీసుకెళ్లారు.

వైరల్ దృశ్యం: ఈ వినూత్న దృశ్యం ప్రయాణికులను, బాటసారులను ఎంతగానో ఆకట్టుకుంటూ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం భక్తుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

మధిర: వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మధిర మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, పాలకవర్గ సభ్యులు, తహశీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్, సీఐ రమేష్ తదితరుల సమన్వయంతో నిమజ్జన ప్రాంతంలో భద్రతా చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రదేశంలో హైడ్రా, పోలీసు, మత్స్యశాఖ బృందాలతో పాటు రాఫ్టలను అందుబాటులో ఉంచారు. మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, తాగునీరు తదితర సౌకర్యాలను సిద్ధం చేశారు.నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించనున్నారు. భక్తులు, ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు కోరారు.

# హరిబాబు హత్యకేసులో నిందితుడు సంతోష్ అరెస్ట్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:



నిందితుడి అరెస్ట్: హరిబాబు హత్యకేసు నిందితుడు సంతోష్‌ను నిజామాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించారు.

ఘటన వివరాలు: సంతోష్ ఈ నెల 17న నిజామాబాద్‌లో నడిరోడ్డుపై హరిబాబును హత్యచేశారు.

హత్యకు కారణం: యూట్యూబర్ వైష్ణవి హత్యకు ప్రతీకారంగానే చంపినట్లు సంతోష్ ఓ వీడియోలో పేర్కొన్నాడు. తల్లి, బంధువుల సహకారంతో హరిబాబును హత్య చేసినట్లు తేలింది.

స్వాధీనం: హత్యకు ఉపయోగించిన రెండు కత్తులు, రెండు కర్రలు, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# మంటల్లో కాలి బూడిదైన కారు.. వ్యక్తి సజీవదహనం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

ప్రమాద వివరాలు: సూర్యాపేట మండలం పిల్లలమర్రి ఫ్లైఓవర్ సమీపంలో ఖమ్మం-హైదరాబాద్ 365వ జాతీయ రహదారిపై ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

కారు దగ్ధం: కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది.

సజీవదహనం: కారులో ఉన్న వ్యక్తి సజీవదహనం అయ్యాడు.

పోలీసుల దర్యాప్తు: సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కారులో ఒక వ్యక్తి మాత్రమే ఉన్నాడా.. లేక మరెవరైనా ఉన్నారా అనే విషయం స్పష్టంగా తెలియరాలేదు.

# గణేష్ శోభాయాత్రలో అపశృతి.. డాన్స్ చేస్తూ యువకుడి మృతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:



ఘటన వివరాలు: నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలంలో గణేష్ శోభాయాత్రలో విషాద ఘటన చోటుచేసుకుంది.

యువకుడి మృతి: శనివారం రాత్రి గణేష్ నిమజ్జన ఊరేగింపులో డాన్స్ చేస్తున్న సింగారపు బాలయ్య అలియాస్ రాము (34) అలసిపోయి ఇంటి ముందు మెట్లపై కూర్చున్నాడు.

గుండెపోటు: ఇంతలో గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోగా, కుటుంబసభ్యులు, స్థానికులు CPR చేసి వెంటనే హాలియాలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# సుందరయ్య నగర్ గణపతిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

మధిర పట్టణంలోని సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్‌యార్డ్‌చైర్మన్‌రంగా హనుమంతరావు, శివాలయం మాజీ చైర్మన్ పాతిబండ్ల సత్యంబాబు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురూంశెట్టి కిషోర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు నెల్లూరు రాము స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు.

# ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:



మధిర రూరల్ :రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల కు అందిస్తున్న నూతన యూనిఫాంను పంపిణీ చేసిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు.

మధిర మండలం దెందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ పేడ్ మా కే నామ్ మనకు జన్మనిచ్చిన మాతృమూర్తి పై ప్రేమతో ఆమెను అభినందిస్తూ ఒక మొక్కను నాటడం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, తనతో పాటు పాఠశాలలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులుచే ఉపాధ్యయినీ ఉపాద్యాయులు చే కూడా మొక్కలు నాటించారు అదే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన యూనిఫాం పంపిణీ చేసారు చేశారు.

ఈ కార్యక్రమంలో దెందుకూరు పంచాయతీ పాలకవర్గం, ఈ జీ యస్ సిబ్బంది, యఫ్ ఏ గారు పాఠశాల ఉపాధ్యయినీ ఉపాధ్యాయులు, మరియు గ్రామ పెద్దలు పిల్లలు , ఉత్సాహంగా పాల్గొన్నారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం ,సెప్టెంబర్,21, 2026

www.trinetnews.com

# విద్యార్థుల్లో స్ఫూర్తినింపిన భారతీయం

## 108 మంత్రాలతో భారతమాతకు పుష్పాంజలి, హారతులు

**భారతీయ సంస్కృతి, దేశభక్తి, సేవాభావం, సైనికుల త్యాగాల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా కొనసాగిన 'భారతీయం' కార్యక్రమం**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

కాకినాడ జిల్లా తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. సత్సంగంలో మంత్రి నారా లోకేష్‌కు చాగంటి కోటేశ్వరరావు వేద ఆశీర్వచనం అందించారు. కంచి కామకోటి పీఠం 68వ పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి (కంచి పరమాచార్య) రచించిన 'దేవుని స్వరం' పుస్తకాలను ఈ సందర్భంగా లోకేష్ కు బహుకరించారు. అనంతరం సత్సంగం సభ్యులతో మంత్రి ముచ్చటించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతతో పాటు దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

వినూత్నంగా భారతమాతకు హారతులు

కార్యక్రమంలో భారతమాతకు 108 మంత్రాలతో పుష్పాంజలి సమర్పించారు. భారతీయతను ప్రతిబింబించే శబ్దాలను, స్వరాలను మేళవించి 'వందేమాతరం' గీతాలాపనతో వినూత్నంగా భారతమాతకు హారతులు ఇచ్చారు.

సైనిక సేవలను విద్యార్థులతో పంచుకున్న మాజీ సైనికుడు

కార్యక్రమంలో మాజీ సైనికుడు డా. కిరణ్ కుమార్ భారత సైన్యంలో తాను అందించిన సేవలు, తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశ రక్షణ కోసం ఆయన అందించిన సేవలను అభినందిస్తూ మంత్రి డా. కిరణ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ మెమెంటోలు అందజేసి సత్కరించారు. భారతీయ సంస్కృతి, దేశభక్తి, సేవాభావం, సైనికుల త్యాగాల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా 'భారతీయం' కార్యక్రమం కొనసాగింది.

# తైక్వాండో క్రీడాకారులకు ఘన సన్మానం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

కాకినాడ జిల్లాలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో పిఠాపురం ఎస్ఎన్ఆర్ తైక్వాండో క్లబ్ క్రీడాకారులు సత్తా చాటారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి 19 బంగారు, 10 వెండి, 3 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం పిఠాపురంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో క్లబ్ కోచ్ ఎస్. నాగరాజు మాట్లాడుతూ క్రీడాకారులు అద్భుత ప్రతిభతో పతకాలు సాధించి క్లబ్‌తో పాటు పిఠాపురానికి గర్వకారణంగా నిలిచారని తెలిపారు. పతక విజేతలను జనసేన పార్టీ పిఠాపురం టౌన్ ఇన్‌చార్జి డా. చిక్కాల వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, ఆర్ఆర్ పార్క్ వాకర్స్ అధ్యక్షుడు పద్మరాజు, సత్యనారాయణ తదితరులు అభినందించారు. క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. క్రీడాకారుల విజయానికి కృషి చేసిన కోచ్ నాగరాజు, సహకరించిన తల్లిదండ్రులు, క్లబ్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. క్రీడల్లో విజయం సాధించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

# నేటి నుంచి పిఠాపురంలో పవన్ కళ్యాణ్ రెండు రోజుల పర్యటన...

## 21న పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు..



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. సెప్టెంబర్ 21 నుంచి 22 వరకు ఆయన పర్యటన కొనసాగనుంది. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు 22న పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు.

**21న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు**

సెప్టెంబర్ 21న ఉదయం 8 గంటలకు పిఠాపురం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి యు.కొత్తపల్లి మండలంలోని నాగులపల్లి సీపీడబ్ల్యూఎస్‌కు పవన్ కళ్యాణ్ బయలుదేరుతారు. ఉదయం 8.20 గంటలకు నాగులపల్లి సీపీడబ్ల్యూఎస్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఎఫ్.కే. పాలెం గ్రామానికి చేరుకుని ఉదయం 9.15 గంటలకు ట్యాంక్ ఆధునీకరణ పనులకు ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి పిఠాపురంలోని పీఠికాపుర వనానికి చేరుకుని ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 10.35 గంటలకు ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని బస చేస్తారు.

**22న బహిరంగ సభ**

సెప్టెంబర్ 22న ఉదయం 8.20 గంటలకు గెస్ట్‌హౌస్ నుంచి గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామానికి బయలుదేరుతారు. 8.50 గంటలకు తాటిపర్తిలో రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 9.20 గంటలకు పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ గ్రౌండ్స్‌కు బయలుదేరి ఉదయం 9.50 గంటలకు బహిరంగ సభకు హాజరవుతారు. సభ అనంతరం ఉదయం 10.55 గంటలకు తిరిగి ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు బయలుదేరి 11 గంటలకు చేరుకుంటారు. అనంతరం తిరుగు ప్రయాణం ఉంటుంది. పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో అధికారులు, పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథుడు..



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

వినాయక చవితి వేడుకల్లో భాగంగా పిఠాపురం పట్టణంలో ప్రతిష్ఠించిన పలు గణనాథుల నిమజ్జనాల కార్యక్రమం ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేర్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడికి వీడ్కోలు పలికారు. డప్పు వాయిద్యాలు, భక్తుల సందడి మధ్య సాగిన నిమజ్జన ఊరేగింపు ఆకట్టుకుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులు నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# నాగారంలో యూటర్న్ సమస్యకు పరిష్కారం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

నాగారం ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న యు టర్న్ సమస్యకు పరిష్కారం లభించింది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి డీసీపీతో సమస్యపై చర్చించారు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి యు- టర్న్ నీ తిరిగి ఓపెన్ చేయాలనీ కోరారు చర్చల అనంతరం నేడు నాగారం లోని యు టర్న్ ని తిరిగి ఓపెన్ చేశారు

# గుంటూరు జిల్లాలో సమగ్ర ఆర్థిక అభివృద్ధికి ప్రణాళిక

## జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

అమరావతి రాజధాని పరిధిలోని మంగళగిరి ఐటీ పార్క్, ఎయిమ్స్‌తో పాటు గుంటూరు, తెనాలి నగరాలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను అనుసంధానిస్తూ సమగ్ర ఆర్థిక అభివృద్ధి సాధించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అమరావతి ఆర్థిక ప్రాంత ప్రణాళిక, జిల్లా ఆర్థికాభివృద్ధి ప్రణాళికపై జిల్లా అధికారులు, నిపుణుల ప్రతినిధులతో ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. జిల్లాలో ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలు, అభివృద్ధి చెందుతున్న రంగాలు, సేవా రంగాల ప్రాధాన్యతపై చర్చించారు. మిర్చి, పసుపు వంటి పంటలను ముడి ఉత్పత్తులుగా ఎగుమతి చేయకుండా స్థానికంగానే ఆహార శుద్ధి, నాణ్యత విభజన, విలువ పెంపు పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కృష్ణా నదీ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు.

వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు పొందేందుకు పటిష్టమైన ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల విజయవాడలో జరగనున్న ప్రాంతీయ సదస్సును దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.

సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి పి. శేషశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి, పరిశ్రమల మౌలిక వసతుల సంస్థ ప్రాంతీయ అధికారి నరసింహారావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు పి. సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమంను

## ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వినాయక చవితి సందర్భంగానియోజకవర్గంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్-2లో శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం గుంటూరు శ్రీనివాసరావుపేట 9వ లైన్, 11వ లైన్ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు హాజరై ప్రారంభించారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి, పర్యావరణ హితమైన మట్టి వినాయకులను ప్రోత్సహించాలని, ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో పాటు సామాజిక బాధ్యతతో నిర్వహించాలని సూచించారు.

# జనతా ఫౌండేషన్ సేవలను అభినందించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జనతా ఫౌండేషన్‌కు సంబంధించిన టీ-షర్ట్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, జనతా ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా నెల్లూరు నగరంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తోందని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. అదేవిధంగా, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడంలో జనతా ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని ఉపకులపతి కొనియాడారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా స్వచ్ఛంద సంస్థలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి ప్రసాద్ మాట్లాడుతూ, ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనతా ఫౌండేషన్ కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు వాలంటీర్స్ గా సేవలు చేసే వారికి




జనతా ఫౌండేషన్ లోగోతో టీ షర్ట్లు డొనేట్ చేసినటువంటి నరసింహారావు గౌడ్ కి సంస్థలోని సభ్యులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత , జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి ప్రసాద్ పాటు ఫౌండేషన్ మిత్రబృందం సభ్యులు డాక్టర్ బి. వెంకటసుబ్బారెడ్డి, పులి మనోజ్ కుమార్, నరసింహ, భగవాన్ రెడ్డి, విజయ్, రామ్మోహన్, సుమన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనతా ఫౌండేషన్ ప్రతినిధులు ఉపకులపతికి కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో శ్రీమలయప్ప

## రామభక్త హనుమంతునిపై భక్తులను కటాక్షించిన శ్రీమలయప్ప







**తిరుమల, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన ఆదివారం శ్రీమలయప్పస్వామివారు కోదండరాముని అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.

వాహనం ముందు గజరాజులు గంభీరంగా నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ హనుమంత వాహనసేవ భక్తి పారవశ్యంతో వైభవంగా సాగింది. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ "గోవిందా... గోవిందా..." అంటూ స్వామివారిని దర్శించుకున్నారు.

**హనుమంత వాహనం -- భగవద్భక్తికి ప్రతీక**

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు ఉదయం శేషాచలాధీశుడు శ్రీరామావతారంలో తన పరమభక్తుడైన హనుమంతునిపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులలో అగ్రగణ్యుడైన హనుమంతుడు భగవంతునిపై అచంచలమైన భక్తి, సేవాభావం, శరణాగతికి ప్రతిరూపంగా నిలుస్తాడు.గురుశిష్యులైన శ్రీరాముడు, హనుమంతుల దివ్యసంబంధం భక్తి, జ్ఞానం, సేవాతత్వాల సమన్వయాన్ని చాటిచెబుతుంది. హనుమంత వాహనంపై కోదండరాముని దర్శించుకోవడం ద్వారా భక్తులకు భగవద్భక్తి, ధర్మనిష్ఠ, శరణాగతి భావాలు మరింతగా పెంపొందుతాయని ఆధ్యాత్మిక విశ్వాసం. ఈ వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా క్రీడల్లో రజత పతకం సాధించిన షూటర్లు సోనమ్ ఉత్తమ్ మస్కర్, ఎలవెనిల్ వాలరివన్, విదర్శ కె. వినోద్‌లకు ప్రధాని అభినందనలు



**ట్రినెట్ న్యూస్, 20 సెప్టెంబర్ 2026, ఢిల్లీ**
ఆసియా క్రీడలు--2026లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రజత పతకం సాధించిన సోనమ్ ఉత్తమ్ మస్కర్, ఎలవెనిల్ వాలరివన్, విదర్శ కె. వినోద్లను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు.

వారి విజయం రాబోయే రోజుల్లో అనేక మంది క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ప్రధాని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ:

"కఠోర శ్రమ, జట్టు సమన్వయం అద్భుతమైన ఫలితాన్ని అందించాయి!

ఆసియా క్రీడలు--2026లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రజత పతకం సాధించిన సోనమ్ ఉత్తమ్ మస్కర్, ఎలవెనిల్ వాలరివన్, విదర్శ కె. వినోద్‌లను చూసి గర్వంగా ఉంది." అని పేర్కొన్నారు.

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన జి. కిరణ్ కుమార్

**న్యూఢిల్లీ, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
తెలంగాణ నుంచి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ ) సభ్యుడిగా ఎన్నికైన జి. కిరణ్ కుమార్ నేడు న్యూఢిల్లీలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మన్నన్ కుమార్ మిశ్రా తో పాటు పలువురు బీసీఐ సభ్యులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి పదవీకాలం ముగించుకుంటున్న బీసీఐ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి కూడా కార్యక్రమానికి హాజరై కిరణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. కిరణ్ కుమార్ గత 25 సంవత్సరాలకు పైగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ, న్యాయవాదుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్నారు. ఆయన మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ (ఎంసీసీబీఏ ),నాంపల్లి, హైదరాబాద్లో జనరల్ సెక్రటరీగా, అనంతరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. బార్ అసోసియేషన్‌లో ఆయన పదవీకాలంలో న్యాయవాదుల కోసం పలు సంక్షేమ మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు కృషి చేశారు. బీసీఐ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు,



న్యాయవాదులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ న్యాయవాదుల సమస్యలు, అవసరాలు మరియు వారి హక్కులను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకెళ్లి, న్యాయవాదుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, గౌరవం, రక్షణ కోసం నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు. అలాగే రాష్ట్ర బార్ కౌన్సిళ్లను మరింత బలోపేతం చేయడం, న్యాయవాదులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను జాతీయ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయడం తన ప్రధాన లక్ష్యాలలో భాగమని కిరణ్ కుమార్ తెలిపారు.

# గణేష్ నవరాత్రులలో భాగంగా 7 వ రోజు ఆదివారం కూడా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.





**హైద్రాబాద్ , ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20.**
గణేష్ నవరాత్రులలో భాగంగా 7 వ రోజు ఆదివారం కూడా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

బన్సీలాల్ పేట లో..బన్సీలాల్ పేట డివిజన్ లోని ముస్లిం వక్ఫ్ బోర్డ్, జయ ప్రకాష్ నగర్, గండెమ్మ టెంపుల్, వడ్డెర బస్తీ, రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీ, గాంధీ నగర్, జజ నగర్, అరుణ్ జ్యోతి కాలనీ, భోలక్ పూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణ నాధులను ద్విచక్ర వాహనంపై తిరుగుతూ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్, వెంకటరమణ, కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, వినోద్, కొత్తూరు వెంకట్, శాంతి కుమార్, గజ్జెల శ్రీనివాస్, లంక రాజు, అబ్బాస్, భరత్, జ్ఞాని, అశోక్ తదితరులు ఉన్నారు.

సనత్ నగర్ డివిజన్ లో...సనత్ నగర్ డివిజన్ లోని లోదా అపార్ట్మెంట్, సుందర్ నగర్ కమిటీ హాల్, ఉదయ్ నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణ నాధులను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, పురుషోత్తం, సమి ఉల్లా తదితరులు ఉన్నారు.

# దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

## దళితులకు, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది

**-దళితుల భూములకు సంపూర్ణ రక్షణ..**
**- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**- విషప్రచారాన్ని నమ్మొద్దు**
**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని, వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాల క్రితం దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశీస్సులతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.

సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎప్పుడూ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రం లో పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు.భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములు ఇచ్చి ఆ భూమిపై హక్కు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూముల పంపిణీ, అలాగే పోడు భూముల విషయంలో గిరిజనులకు సుమారు 2



లక్షల ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు.

భూమిలేని వారికి భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ విధానం అని స్పష్టం చేశారు.

దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిన దొరవారి మాటలు నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తరపున దళిత కుటుంబాలకు తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని "మీ అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని ఆయన అన్నారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని మంత్రి అన్నారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.

దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఎవరో ఏదో చెప్పారని భయపడాల్సిన అవసరం లేదు. మీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇస్తోంది. వాస్తవాలను తెలుసుకోకుండా ఎలాంటి విషప్రచారాన్ని నమ్మవద్దు. " అని మంత్రి పేర్కొన్నారు. దళితులను రెచ్చగొట్టి వారి భూముల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే ప్రయత్నాలను అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు.

దశాబ్దాలుగా భూములపై హక్కులు లేక ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమైన దళిత, గిరిజనులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళిత, గిరిజనులకు వారి భూములపై హక్కులను కల్పించి మరింత పటిష్టం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంఅని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

దళిత కుటుంబాలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీసీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటం అవసరం

## 2027 జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ చేర్చి కులగణన చేపట్టాలి

**-జాతీయ ఓబీసీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్లో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో శాస్త్రీయంగా లెక్కించినప్పుడే వారికి జనాభా ప్రాతిపదికన న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు

బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో నిర్వహించిన "ఓబీసీ జనాభా గణనపై కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలు - ఓబీసీల తక్షణ బాధ్యతలు- భవిష్యత్ కార్యాచరణ" అనే అంశంపై జరిగిన జాతీయ ఓబీసీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, జాతీయ స్థాయిలోని వివిధ ఓబీసీ సంఘాల నాయకులు, మేధావులు, ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ నేతలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లోని ఓబీసీ ఫోరం



ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో బీసీల సమస్యలపై కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను కూడా కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**తెలంగాణలో కులగణనను పూర్తి చేశాం**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టేందుకు చర్యలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. వివిధ వర్గాల నిపుణులు, మేధావులు, స్టేక్‌హోల్డర్ల అభిప్రాయాలను తీసుకుని ప్రశ్నావళిని రూపొందించామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి స్వీయ ప్రకటన ఆధారంగా సమాచారాన్ని సేకరించామని, ప్రతి 150 కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగిని కేటాయించి కులగణన ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు.

బీసీలకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలంటే ఖచ్చితమైన ఎంపిరికల్ డేటా అవసరమని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కులగణన ద్వారా ఎంపైరికల్ డేటాను సేకరించిందని తెలిపారు.

దేశంలో వివిధ వర్గాల జనాభా లెక్కలు నిర్వహిస్తున్నప్పటికీ, బీసీల జనాభాను లెక్కించడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కులగణన కేవలం జనాభా లెక్కల ప్రక్రియ కాదని, అది సామాజిక న్యాయానికి పునాది అని స్పష్టం చేశారు.

**50 శాతం పరిమితిపై పునరాలోచన అవసరం**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని మంత్రి స్పష్టం చేశారు. అయితే బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరిగే విషయంలో 50 శాతం రిజర్వేషన్ పరిమితి అడ్డంకిగా మారకూడదన్నారు.

తెలంగాణలో కులగణన పూర్తి చేసి దేశానికి ఒక మార్గాన్ని చూపించామని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. "బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కించాలి.. జనాభాకు అనుగుణంగా న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి.. 2027 జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్‌ను చేర్చాలి.. బీసీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారు

**కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసింది**
**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాల్లో ఎల్ నినో వల్ల వర్షాలు లేవని, తీవ్ర కరువు పరిస్థితులు కనబడుతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ , నాడు కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులు గత10ఏళ్లలో పూర్తి చేసి ఉంటే నేడు రైతులకు ఇంత గోస ఉండేది కాదని మంత్రి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందే బిఆర్ఎస్ నాయకులని మంత్రి విమర్శించారు.

**కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

ఓ బచ్చాగాడు నిన్న వచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

జూరాల, నెట్టంపాడు ప్రాజెక్ట్ లో ఎవరి కాలంలో పూర్తి అయ్యాయో ప్రజలకు తెలుసన్నారు.



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తరువాత ప్రారంభించిన కాళేశ్వరం కట్టిండు కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాలమూరుకు నిధులు ఇవ్వకుంటే, పాలమూరు ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. దొర కేసీఆర్ ను అప్పుడు మహబూబ్ నగర్ ఎంపీగా గెలిపించారు.

10 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరుకు ఏం చెయ్యలేదని మంత్రి అన్నారు.

ఆరోజు పాలమూరు ప్రజలు గెలిపించకపోతే ఇంట్లో పండుకుంటుంటే, పాలమూరు ప్రజల అండలేకపోతే ముఖ్యమంత్రి ఆ కాకపోతుండే... అడుక్కోని తింటుంటే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మీద పడి దోచుకొని తిని లక్షలకోట్ల అప్పు చేసారని,

చావు దినాలకు వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారు.. సిగ్గుండాలి అని కేటీఆర్ ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంక్షేమం, ప్రజాసేవ తెలుసు అని, బీఆర్ఎస్ నాయకులకు దోపిడీ మాత్రమే తెలుసన్నారు. అయ్యాకొడుకులు 100 ఎకరాలు అక్రమంగా సంపాదించారని మంత్రి ఆరోపించారు.

## ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించిన వాసవి క్లబ్

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్



హాలియా: వాసవి క్లబ్ హాలియా గ్రేటర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ఇంజనీర్ కె. కళ్యాణి, సబ్ ఇంజనీర్ కటుకూరి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ రంగంలో సేవలందిస్తున్న కె. కళ్యాణి, కటుకూరి శేఖర్‌లను వాసవి క్లబ్ హాలియా గ్రేటర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇంజనీర్ల సేవలను కొనియాడుతూ వారి వృత్తిపరమైన కృషిని అభినందించారు.కార్యక్రమంలో ఐపీసీ శోభన్ బాబు, జిల్లా చైర్మన్ బచ్చు సతీష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు కేశ శేఖర్, అంకిశెట్టి రమేష్, సురేందర్

## ఇందిరమ్మ ఇండ్ల అలాట్‌మెంట్ లెటర్లు నేడే

## రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20

అన్ని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ ప్రాజెక్టుల కింద ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన అలాట్‌మెంట్ లెటర్లు సోమవారం నుండి జారీ చేయబడతాయని

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఎంపికైన లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకుఎస్ఎంఎస్ వాట్సాప్ ద్వారా అలాట్‌మెంట్ లెటర్లు నేరుగా పంపించబడతాయని తెలిపింది. అదేవిధంగా, లబ్ధిదారులు తమ అలాట్‌మెంట్ లెటర్లను పొందేందుకు తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచబడతాయని పేర్కొంది.

ఎంపికైన లబ్ధిదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లతో పాటు టీజీఎచ్బీ వెబ్‌సైట్‌ను కూడా పరిశీలించవలసిందిగా సూచించింది. సోమవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు గౌరవ రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

రాయదుర్గంలో మల్కం చెరువు వెనుక భాగంలో ఉన్న సుమారు 2.85 ఎకరాల ప్రభుత్వ/తెలంగాణ హౌసింగ్ బోర్డు భూమిలో, ఒక్కొక్కటి సుమారు 528 చ.అ. విస్తీర్ణంతో 480 ఫ్లాట్లు నిర్మించడానికి ప్రతిపాదించబడిందని బోర్డు తెలిపింది. ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారు కేవలం రూ.6.00 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం ఒక్కో ఫ్లాట్‌కు రూ.5.00 లక్షల సబ్సిడీ అందించడంతో పాటు భూమి మొత్తం వ్యయాన్ని కూడా భరిస్తోందని తెల్పింది.



ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్టు కోసం వినియోగిస్తున్న 2.85 ఎకరాల భూమి విలువ సుమారు రూ.752 కోట్ల నుంచి రూ.767 కోట్ల వరకు ఉంటుందని తెల్పింది.

ప్రధాన ప్రాంతంలో, సాధారణ మార్కెట్‌లో సమానమైన ఫ్లాట్ విలువ సుమారు రూ.50 లక్షలు ఉండే పరిస్థితిలో కూడా, ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి కేవలం రూ.6.00 లక్షల లబ్ధిదారు వాటాతో, అదనంగా రూ.5.00 లక్షల ప్రభుత్వ సబ్సిడీ మరియు ఉచిత భూమితో ఇందిరమ్మ ఇండ్ల ఫ్లాట్‌ను అందిస్తోంది. తద్వారా ప్రధాన ఉపాధి కేంద్రాలు మరియు నగర మౌలిక సదుపాయాలకు సమీపంలో సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో గృహ సదుపాయం కల్పిస్తోంది.

రాయదుర్గంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన సంబంధిత అలాటీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యక్రమ స్థలానికి చేరుకొని, పెద్ద సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ చైర్మన్ హౌసింగ్ కమిషనర్ కోరారు.

## అక్కాచెల్లెళ్ల మృతిపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి.. లకుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శ



హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:


ములుగు మండలం కాశీందేవిపేటలో నీటికుంటలో పడి మృతి చెందిన అహ్మద్ పాషా కుమార్తెలు సమ్యాన్, ఆసియా కుటుంబాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫోన్‌లో పరామర్శించారు. ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆస్పత్రిలో మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చింది

## 45 ఏళ్ల గర్భిణికి గాంధీ ఆస్పత్రిలో విజయవంతమైన చికిత్స..




సికింద్రాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:

అత్యంత విషమ పరిస్థితిలో గాంధీ ఆస్పత్రి ఎంఐసీయు లో చేరిన 45 ఏళ్ల గర్భిణి చికిత్సకు స్పందించి కోలుకున్నారు. ఆగస్టు 27న తీవ్ర అస్వస్థతతో, ఇంట్యూబేట్ చేసిన స్థితిలో ఆస్పత్రికి తీసుకురాగా, పరీక్షల్లో పెరిపార్టుమ్ కార్డియోమయోపతి (పిపిసిఎం), తీవ్రమైన మెటబాలిక్ ఆసిడోసిస్, లెఫ్ట్ వెంట్రిక్యులర్ డైస్ఫంక్షన్, ఉన్నట్లు గుర్తించారు. గెస్టేషనల్ డయాబెటిస్, హైపర్‌టెన్షన్, హైపోథైరాయిడిజం కూడా ఉండటంతో వైద్యులు అత్యవసరంగా ఎల్ఎస్ సిఎస్ నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం మెకానికల్ వెంటిలేషన్‌తో పాటు నోరడ్రెనాలైన్, డోబుటమైన్ ఇనోట్రోపిక్ సపోర్ట్ అందించారు. ప్రారంభ ఏకోకార్డియోగ్రామ్ లో ఈఎఫ్ 34 శాతం, గ్లోబల్ ఎల్వి హైపోకినేసియా కనిపించగా, అనంతరం చికిత్సకు స్పందిస్తూ ఆగస్టు 31న ఈఎఫ్ 53




శాతానికి మెరుగుపడింది. క్రియాటినైన్ 1.29 నుంచి 0.56 ఎంజి / డిఎల్ కు తగ్గింది. వెంటిలేటర్ నుంచి సి క్యాప్ / బై పాప్ కు, అనంతరం పూర్తిగా రూమ్ ఎయిర్ కు విజయవంతంగా మారారు. సెప్టెంబర్ 2న ఆమె ఏబిజి కూడా స్థిరంగా నమోదైంది. సెప్టెంబర్ 3న ఐసియు నుంచి వార్డుకు తరలించేందుకు వైద్యులు అనుమతించారు. ప్రస్తుతం ఆమె స్వయంగా శ్వాస తీసుకుంటూ, సాఫ్ట్ డైట్ తీసుకునే స్థితికి చేరుకున్నారు. ఓబిజి, క్రిటికల్ కేర్ మెడిసిన్, కార్డియాలజీ, అనస్తీషియా తదితర విభాగాల సమన్వయంతో చికిత్స అందించి ఈ క్లిష్ట కేసులో విజయవంతమైన ఫలితాన్ని సాధించారు.

## “సమవర్తి” సినిమా ఎమోషన్, యాక్షన్ తో ఆకట్టుకుంటూ ప్రేక్షకులకు ఒక గ్రేట్ అడ్వెంచర్ ఫీల్ కలిగిస్తుంది - టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సత్యదేవ్

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్. ఆయన హీరోగా “సమవర్తి” అనే ఇంట్రెస్టింగ్ సినిమాలో నటిస్తున్నారు. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న 16వ చిత్రమిది. “సమవర్తి” సినిమాను రుద్ర పిక్చర్స్ బ్యానర్ ఉ పంచభూత ప్రొడక్షన్స్, స్ పై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్. వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర టీజర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ఎడిటర్ ఆదిత్య మాట్లాడుతూ – “సమవర్తి” టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. ఈ మూవీ వరల్డ్ ఎలా ఉండబోతుందో టీజర్ లో కొంత పరిచయం మాత్రమే చేశాం. సినిమా చాలా బిగ్ స్పాన్ లో ఉంటుంది. త్వరలోనే థియేట్రికల్ రిలీజ్ ద్వారా మీ ముందుకు రాబోతున్నాం. అన్నారు.

డీవోపీ హర్ష మల్లికార్జున మాట్లాడుతూ – ఈ కథ చెప్పినప్పుడు ఒక పెద్ద బ్యానర్ లో నిర్మించాల్సిన స్పాన్ ఉన్న సినిమా అనిపించింది. అయితే మా ప్రొడ్యూసర్స్ కు మూవీ మేకింగ్ మీద ఉన్న ప్యాషన్ చూసినప్పుడు మా బ్యానర్ చిన్నది కాదు అనే ఫీల్ కలిగింది. సత్యదేవ్ అన్నను మీరు ఎలా చూడాలని అనుకుంటున్నారో ఈ సినిమాలో అలా చూస్తారు. ఇది నా మొదటి సినిమా కావడం హ్యాపీగా ఉంది. అన్నారు.

డీవోపీ దేవ్ దీప్ మాట్లాడుతూ – చాలా మంచి కథతో వస్తున్న చిత్రమిది. ఈ సినిమాలో సత్యదేవ్ గారి పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. డీవోపీగా ఆయన పర్ ఫార్మెన్స్ ను చూసి సర్ ప్రైజ్ అయ్యాను. అన్నారు.

క్రియేటివ్ ప్రొడ్యూసర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ – మా యంగ్ టీమ్ ను నమ్మి అవకాశం ఇచ్చిన మా హీరో సత్యదేవ్ గారికి థ్యాంక్స్. ఈ సినిమాకు మా ప్రొడ్యూసర్స్ ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేము. ఈ చిత్రంతో మనం హిట్ కొట్టబోతున్నామని కాన్ఫిడెన్స్ తో ఉన్నాం. అన్నారు.

ప్రొడ్యూసర్ శశిధర్ మాట్లాడుతూ – సినిమా నిర్మించాలనే ఆలోచన నాకు లేదు. అయితే అజయ్ ఈ కథ చెప్పినప్పుడు ఇంప్రెస్ అయ్యాను, ఈ సినిమా నిర్మించేందుకు ముందుకొచ్చాను. ఇప్పుడు ఈ వేదిక మీద చెబుతున్నా...నా లైఫ్ లో తీసుకున్న బెస్ట్ డెసిషన్ “సమవర్తి” సినిమాను ప్రొడ్యూస్ చేయడమే. నాతో పాటు సినిమాను ప్రొడ్యూస్ చేసిన శివచరణ్ అన్న పూర్తి సపోర్ట్ అందించారు. శ్రీకాంత్ గారు కథ విని అడగగానే డేట్స్ ఇచ్చారు. ఎంతో ఇన్వాల్వ్ అయి మూవీలో నటించారు. మా మూవీకి వర్క్ చేసిన టీమ్ అంతా ప్యాషన్ తో పనిచేశారు. వాళ్ల వర్క్ చూశాకే నాకు సినిమా మీద నమ్మకం ఏర్పడింది. ఐపీఎల్ కప్ కొట్టడానికి విరాట్ కు 18 ఏళ్లు పట్టింది. సత్యదేవ్ అన్న ఈ సినిమాతో పెద్ద సక్సెస్ అందుకోబోతున్నాడు. ఈ సినిమా తర్వాత ఆయనకు తిరుగులేదు. డైరెక్టర్ అజయ్ తనకు కావాల్సిన ఔట్ పుట్ వచ్చేవరకు రాజీపడడు. “సమవర్తి” సినిమా థియేటర్స్ లో మ్యాజిక్ చేయబోతోంది. తెలుగు ఇండస్ట్రీ స్టాండర్డ్స్ మార్చేసే చిత్రమిది. అన్నారు.

ప్రొడ్యూసర్ శివచరణ్ రెడ్డి జక్కిడి మాట్లాడుతూ – మా సినిమాకు ప్యాషనేట్ టీమ్ దొరకడం సంతోషంగా ఉంది. సత్యదేవ్ గారి దగ్గర నుంచి శ్రీకాంత్ గారు, ప్రతి ఒక్కరూ బాగా పర్ ఫార్మ్ చేశారు. ప్రతి టెక్నీషియన్ సినిమా కోసం కష్టపడి పనిచేశారు. ఎంతో ఎఫర్ట్స్ పెట్టి ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశాం. మా సినిమా పెద్ద హిట్ అవుతుంది. మా టీమ్ లోని ప్రతి ఒక్కరి కెరీర్ లో గుర్తుండిపోయే విజయం సాధిస్తుంది. మీరు ఎప్పటిలాగే యంగ్ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.




హీరోయిన్ గానవి లక్ష్మణ్ మాట్లాడుతూ – మా మూవీ టీజర్ కు మీ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఎగ్జైటింగ్ గా ఉంది. డైరెక్టర్ అజయ్ గారు ఈ కథ చెప్పినప్పుడు స్టోరీకి నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఈ సినిమాలో నటించాలని బలంగా కోరుకున్నాను. మాది చిక్ మంగళూరు ప్రాంతం. చుట్టూ అడవులతో, జంతువులతో ఉన్న అందమైన ప్రదేశం. అడవి, అక్కడి నుంచి వచ్చే జంతువులతో మా ప్రాంతం వాళ్లు ఎదుర్కొన్న అనుభవాలను మా నాన్న కథలుగా చెప్పేవారు. హ్యూమన్, నేచర్ వంటి అంశాలు ప్రధానంగా ఉన్న ఈ కథ నా దగ్గరకు వచ్చినప్పుడు హ్యాపీగా అనిపించింది. మా టీమ్ తమ ప్యాషన్ తో ఈ కథకు ప్రాణం పోశారు. ప్రతిసారీ వైవిధ్యమైన కథలతో సినిమాలు చేసే సత్యదేవ్ గారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం సంతోషంగా ఉంది. అలాగే శ్రీకాంత్ గారికి మేమంతా అభిమానులం. ఆయనతో కలిసి నటించే అవకాశం ఈ సినిమా కలిగించింది. అన్నారు.

నటుడు మోహన్ భగత్ మాట్లాడుతూ – ఈ చిత్రంలో రాజీ అనే పాత్రలో నటించాను. ఈ కథ నాకు తెలుసు. ఈ సినిమాతో సత్యదేవ్ పెద్ద విజయం సాధించబోతున్నారు. అజయ్ అండ్ టీమ్ కష్టపడటమే కాదు ఇష్టపడి పనిచేస్తారు. ఈ సినిమాకు అజయ్ పెద్ద ఆర్టిస్టులను తీసుకున్నారు. వాళ్లంతా తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకోబోతున్నారు. త్వరలోనే థియేటర్స్ లో మీ అందరినీ కలుస్తాం. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ – ఆరంభం సినిమాతో నేను మ్యూజిక్ డైరెక్టర్ అయ్యాను. రెండేళ్లుగా సినిమాలు చేస్తున్నాను. బ్రోచేవారెవరురా సినిమా చూసి సత్యదేవ్ అన్నకు పెద్ద ఫ్యాన్ అయ్యాను. శ్రీకాంత్ గారు మాకు స్ఫూర్తిగా నిలుస్తుంటారు. ఇప్పటిదాకా యూత్ సినిమాలకు మ్యూజిక్ చేశాను. “సమవర్తి”తో మాస్, కమర్షియల్ సినిమాకు సంగీతం అందించే అవకాశం కలిగింది. అన్నారు.

డైరెక్టర్ అజయ్ నాగ్.వి. మాట్లాడుతూ – రెండేళ్ల క్రితం ఆరంభం అనే సినిమా చేశాం. సినిమాను క్రియేటివ్ గా చిత్రీకరించడమే మేకింగ్ అని నమ్మాం. అదే సినిమా జర్నీ అనుకునేవాళ్లం. కానీ సినిమా మార్కెటింగ్, రిలీజ్ అనే విషయాలు మాకు అర్థం కాలేదు. అయినా మా ఆరంభం సినిమాకు మంచి పేరొచ్చింది. మేము మరో సినిమా చేసే అవకాశం వస్తుందా, మళ్లీ మా టీమ్ అంతా కలిసి పనిచేస్తామా అనుకునే టైమ్ లో సత్యదేవ్ అన్న పిలిచి ఈ సినిమా అవకాశం ఇచ్చారు. ఆయనకు ఒక థియేట్రికల్ బ్లాక్ బస్టర్ సినిమా సమవర్తితో ఇవ్వబోతున్నాం. సత్యదేవ్ అన్న గురించి మేము ఇక్కడ ఎంత చెప్పినా తక్కువే. ఆయన ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డారు అనేది మీరు టీజర్ లో చూశారు. సత్యదేవ్ అన్న షూటింగ్ లో గాయపడ్డారు. శ్రీకాంత్ గారి క్యారెక్టర్ ఈ కథకు చాలా కీలకం. ఆయన క్యారెక్టర్ వల్లే కథ మొదలవుతుంది. మా ప్రొడ్యూసర్స్ ఎంతో సపోర్ట్ చేశారు. వాళ్ల సహకారం వల్లే ఇంత భారీగా సినిమాను రూపొందించగలిగాము. మా క్రియేటివ్ ప్రొడ్యూసర్ వినయ్ సినిమాకు పెద్ద సపోర్ట్ గా నిలబడ్డారు. కథలో చాలా కీలకంగా ఉండే పాత్రను అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు హీరోయిన్ గానవి లక్ష్మణ్. అన్నారు.

యాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ – డైరెక్టర్ అజయ్ మా ఇంటికి వచ్చి కథ చెప్పాను. కథ బాగా నచ్చింది. ఈ సినిమా నేను ఒప్పుకోవడానికి మెయిన్ రీజన్ నా సోదరుడి లాంటి సత్యదేవ్. ఈ చిత్రంలో నాది డిఫరెంట్ క్యారెక్టర్. స్పెషల్ గా ఉంటుంది. హీరో చేయాల్సిన క్యారెక్టర్ ఇది. ఇవన్నీ కాల్క్యులేట్ చేసుకుని ఈ సినిమాలో నటించాను. ఈ సినిమాకు పనిచేసిన వాళ్లు యువకులు. పాతికేళ్ల వయసు లోపువాళ్లే. వాళ్లతో పనిచేయడం ఫ్రెష్ గా అనిపించింది. నా క్యారెక్టర్ గురించి ఎక్కువగా చెబితే రివీల్ అవుతుంది. కర్ణాటకలో ఈ సినిమా షూటింగ్ చేశాం. ఉదయం మొదలుపెడితే మళ్లీ తెల్లవారుఝాము వరకు షూటింగ్ చేశారు. ఈ టీమ్ ను చూస్తుంటే నా కెరీర్ ప్రారంభం రోజులు గుర్తొచ్చాయి. మేమూ మొదట్లో అలాగే కష్టపడేవాళ్లం. నా క్యారెక్టర్ సీన్స్ మామూలుగా పదిహేను రోజులు పడుతుంది. కానీ వీళ్లు ఐదారు రోజుల్లో చేశారంటే ఆశ్చర్యపోయాను. ఆర్టిస్ట్ సపోర్ట్ ఉంటే ప్రొడ్యూసర్ కు ఎంత మనీ సేవ్ చేయొచ్చు అనేది వీళ్ల టీమ్ ను చూస్తే తెలుస్తుంది. సత్యదేవ్ వండర్ ఫుల్ యాక్టర్. ఏ క్యారెక్టర్ లోనైనా లీనమైపోతాడు. ఆయనతో కలిసి ఈ సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో కొత్త సత్యదేవ్ మీకు కనిపిస్తారు. సత్యదేవ్ వన్ మ్యాన్ షో ఈ సినిమా. అన్నారు.

హీరో సత్యదేవ్ మాట్లాడుతూ – ఈ సినిమా కథ విన్నప్పుడు, నటిస్తున్నప్పుడు, ఎడిటింగ్ లో చూస్తున్నప్పుడు..ఈ సినిమాను మీరు నేను కలిసి థియేటర్స్ లో అనేక సార్లు చూస్తాం. ఈ సినిమాను మీరు పెద్ద హిట్ చేస్తారు అనే నమ్మకం కలిగింది. ఈ టీజర్ ను మీతో పాటు చూస్తున్నప్పుడు నా మనసులో సేమ్ ఫీలింగ్ రిపీట్ అయ్యింది. ఈ అకేషన్ ను బాగా ఎంజాయ్ చేస్తున్నాను. ఆడిషన్స్ ద్వారా సినిమాల అవకాశాలు పొందాను, నేను నటించిన సినిమాలు చూసి మరో సినిమా ఇచ్చారు. అంతేగానీ నేను ఇప్పటిదాకా ఎవర్నీ సినిమా చేయమని అడగలేదు. అందుకు నా మొహమాటమే కారణం. నా మొహమాటం వదిలిపెట్టి నాతో సినిమా చేయి అని నేను అడిగిన మొదటి వ్యక్తి డైరెక్టర్ అజయ్. నాకు సమవర్తి దక్కినట్లు.. మీ ప్రేమ విషయంలో అయినా, ఆఫీస్ లో మీ జీతం విషయమైనా మొహమాటం లేకుండా నిజాయితీగా అడగండి మీకు తప్పకుండా దక్కుతుంది. మీ అందరికీ మీ సమవర్తి దక్కాలని కోరుకుంటున్నా. ఆరంభం తర్వాత అజయ్ కు కొందరు హీరోల నుంచి ఆఫర్స్ వచ్చాయి. కానీ ఆయన ఎంతో హానెస్ట్ గా నాతో సినిమా చేశారు. అజయ్ అంత హానెస్ట్ పర్సన్ ను నేను చూడలేదు. ఇలాంటి బ్యూటిఫుల్ మూవీ నాకు దక్కడం సంతోషంగా ఉంది. సినిమా విషయంలో ఒక పిచ్చి ప్యాషన్ తో ఉంటాడు అజయ్. నేను డ్రీమ్ గా భావించిన షాట్స్, సీన్స్ నాతో అజయ్ ఈ చిత్రంలో చేయించాడు. టీజర్ రిలీజ్ కే సినిమా రిలీజ్ అన్నంత టెన్షన్ పడ్డాం. సమవర్తి సినిమాకు ఒక వండర్ ఫుల్ టీమ్ పనిచేసింది. ఈ టీమ్ మెంబర్స్ ఫ్రెండ్షిప్ కోసం ఈ సినిమా హిట్ అవ్వాలి. దక్షిణ భారత్ లో ఎన్ని అడవులు ఉన్నాయో అన్నింట్లో మేము షూటింగ్ చేశాం. చిత్రీకరణ సమయంలో అడవి జంతువులను, పాములను చూశాం. మాకొక గ్రేట్ అడ్వెంచర్ అనిపించింది. థియేటర్స్ లో మీకూ అదే ఫీల్ కలిగిస్తుంది. మా మూవీలో నటించిన శ్రీకాంత్ అన్నకు స్పెషల్ థ్యాంక్స్. అన్నారు.

నటీనటులు – సత్యదేవ్, శ్రీకాంత్, దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్, తదితరులు

టెక్నికల్ టీమ్

ఆర్ట్ డైరెక్టర్ – మొండ్రు రవికుమార్

కాస్ట్యూమ్ డిజైనర్ – ప్రియాంక రెబెకా శ్రీనివాస్

ప్రొడక్షన్ డిజైనర్ – ఉల్లాస్ హైదర్

ఎడిటర్ – ఆదిత్య తివారి

డీవోపీ – హర్ష మల్లికార్జున, దేవ్ దీప్ గండికుండు

మ్యూజిక్ – సింజిత్ యెర్రమిల్లి

క్రియేటివ్ ప్రొడ్యూసర్ – వినయ్ రెడ్డి మామిడి

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – ఉజ్వల్ బీఎం

ప్రొడ్యూసర్స్ – శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి

డైరెక్షన్ – అజయ్ నాగ్.వి

పీఆర్ఓ – సురేష్ (ఎస్. కె. మీడియా), వంశీ కాక

## పేదల ఉచిత వైద్య శిబిరానికి జనసేన నాయకుల చేయూత

## మందులు, వైద్య సామగ్రి అందజేత.. సేవా కార్యక్రమాలకు అండగా ఉంటామని హామీ

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:

పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పమిడాల చెంచయ్య--రాఘవమ్మ మెమోరియల్ వైద్య శిబిరానికి జనసేననాయకుడు వినయ్ గౌడ్ చేయూతనందించారు. ఆదివారం జనసేన నాయకుడు పసుపులేటి సాయితో కలిసి శిబిరం వ్యవస్థాపకుడు పమిడాల సుబ్బారావును కలసి మందులు, డ్రెస్సింగ్ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు వారిని శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగావైద్యసేవలుఅందించడం

అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. వైద్య శిబిరానికి అవసరమైన సహాయాన్ని తనవంతుగా అందిస్తానని భరోసా ఇచ్చారు.పసుపులేటి సాయి మాట్లాడుతూ.. నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ పమిడాల సుబ్బారావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

పమిడాల సుబ్బారావు మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి కూడా రోగులు వైద్యం కోసం శిబిరానికి వస్తుంటారని పేర్కొన్నారు. వినయ్ గౌడ్, పసుపులేటి సాయిఅందించినమందులు,వైద్యసామగ్రిపేదరోగుల కుఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సేవా





కార్యక్రమానికి చేయూతనందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్తులు, జనసైనికులు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ సురక్ష సంకల్ప్ లో మహిళలకు అవగాహన..

**నాచారం, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20 :**

గణేష్ సురక్ష సంకల్ప్-2026 కార్యక్రమంలో భాగంగా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ కే.ఎల్. రెడ్డి నగర్ లోని వక్రతుండ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్, రామ్మోహన్ పాల్గొనగా, షీ టీమ్ ఎస్ఐ కమలాభాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న వేధింపులు, మహిళల భద్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించాల్సిన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఎలాంటి సమస్య ఎదురైనా



భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# హిందూ సామ్రాట్ టీమ్ ఆహ్వానం మేరకు మన హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనార్ విఘ్నానాయకునికి పూజ లు

**హైదరాబాద్ , త్రినెట్ న్యూస్, సెప్టెంబర్,20.**



హిందూ సామ్రాట్ టీమ్ ఆహ్వానం మేరకు మన హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనార్ ఆదివారం హమాలీబస్తి లోని ధర్మ వద్ద హిందూ సామ్రాట్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపనికి వచ్చి పంతులు వేదమాంత్రాలతో చేస్తున్న పూజ లో పాల్గొని విఘ్నానాయకునికి పూజ లు చేసి హారతి కూడా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమములో సందీప్, దినేష్,పవన్, మూర్తి, యాదగిరి?క్. సత్యనారాయణ శుభాష్,రవి, నిర్మల విజయమ్మ చెందన బస్తి వాసులు దుర్గ, అరుణ,శ్యామ్ సంపత్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ఉపాధి కల్పనలో కోదాడ మెగా జాబ్ మేళా మైలురాయి 350 కంపెనీలను ఒకే వేదిక్ళుపైకి తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్

**30 వేలకుపైగా రిజిస్ట్రేషన్లు.. 5,725 మంది అభ్యర్థుల షార్ట్‌లిస్ట్**
**-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**

విద్యావంతులైన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేయాలన్న లక్ష్యంతో నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతమైంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో సుమారు 350 కంపెనీలు ఒకే వేదికపైకి రాగా, 30 వేల మందికిపైగా ఉద్యోగార్థులు నమోదు చేసుకున్నారు. వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 5,725 మంది అభ్యర్థులు తదుపరి నియామక ప్రక్రియకు షార్ట్‌లిస్ట్ అయ్యారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి నేతృత్వంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఈ భారీ నియామక కార్యక్రమం గ్రామీణ నిరుద్యోగ సమస్యను ప్రధానాంశంగా తీసుకుంది. భౌగోళిక దూరం, ఉద్యోగ సమాచార లోపం, ఆర్థిక పరిమితుల కారణంగా ప్రముఖ సంస్థలను చేరుకోలేకపోతున్న గ్రామీణ యువతకు స్థానికంగానే అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన యువత ఈ మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాచార సాంకేతికత, ఫార్మా, తయారీ, వైద్య ఆరోగ్య రంగం, బ్యాంకింగ్, రిటైల్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన సంస్థలు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించాయి. గ్రామీణ కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నప్పటికీ, వారికి సరైన సమయంలో ఉద్యోగ సమాచారం అందడం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, సంస్థలను సంప్రదించడం, ఇంటర్వ్యూల కోసం పదేపదే నగరాలకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఒక యువకుడి గ్రామ చిరునామా లేదా కుటుంబ ఆర్థిక పరిస్థితి అతని ఉద్యోగ అవకాశాలకు అడ్డంకిగా మారకూడదన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

అర్హులైన ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న కంపెనీలు, తొలి అవకాశం కోసం నిరీక్షిస్తున్న గ్రామీణ యువతను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి మధ్య ఉన్న అంతరాన్ని ఈ మేళా తగ్గించిందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, నైపుణ్యాలను నేరుగా సంస్థల ప్రతినిధుల ముందు ప్రదర్శించడంతోపాటు సంఘటిత రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలపై అవగాహన పొందారని తెలిపారు.

గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళా అనుభవానికి కొనసాగింపుగా కోదాడలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో చేపట్టారు. పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ఐదు జిల్లాల అధికార యంత్రాంగంతో ముందస్తుగా సమన్వయం చేసుకుని యువతను పెద్ద ఎత్తున సమీకరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ కార్యక్రమానికి సహకారం అందించాయి. జాబ్ మేళాలో పాల్గొన్న యువతను ఉద్దేశించి శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంలో కోదాడ మెగా జాబ్ మేళా రాష్ట్రంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఒకే వేదికపైకి సుమారు 350 కంపెనీలను తీసుకురావడం అసాధారణమైన ప్రయత్నమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి భారీ ఉద్యోగ మేళాలను నిర్వహించి యువత నివసిస్తున్న ప్రాంతాలకు చేరువలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఐటీ--పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులతో వారు మాట్లాడి, ఉద్యోగ అవకాశాలు పొందిన అభ్యర్థులను అభినందించారు. ఐదు జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంతోపాటు పరిశ్రమలు--ఉద్యోగార్థుల మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి కోదాడ మెగా జాబ్ మేళా బలమైన వేదికగా నిలిచింది. అర్హత, ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువతకు కొత్త ఆశలు కల్పిస్తూ గ్రామీణ ఉపాధి కల్పనలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది.

# పేట బస్టాండ్‌లో ప్రయాణికుల అవస్థలు: పట్టించుకోని ఆర్టీసీ అధికారులు




**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ ఆవరణలో బస్సులు రాకపోకలు సాగించేందుకు వేర్వేరు మార్గాలు ఉండగా, ప్రయాణికులు కాలి నడకన లోపలికి వెళ్లేందుకు ఉన్న దారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ప్రయాణికుల కాలిబాట మార్గం మొత్తం నీరు నిలిచిపోయి చిన్నపాటి కుంటను తలపిస్తోంది. దీంతో బస్టాండ్‌లోకి వెళ్లాల్సిన విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు ఈ నీటి గుంటల మధ్య నడవలేక నానా అవస్థలు పడుతున్నారు. గత కొద్ది రోజులుగా ఈ సమస్య తీవ్రంగా వేధిస్తున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పట్ల ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల రాకపోకలకు అనువుగా కాలిబాటను బాగుచేయాలని పలువురు కోరుతున్నారు.

# 'ది ప్యారడైజ్' ప్రేక్షకుల అంచనాలని అందుకుంటుంది. మాస్, యాక్షన్ థియేటర్ అదిరిపోయేలా ఉంటుంది.

## జడల్ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ తెలుగు సినిమాలో రాలేదు.నా కెరీర్ లోనే ఎక్కువ హార్డ్ వర్క్ చేసిన సినిమా ప్యారడైజ్.

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

ప్యారడైజ్ యాక్షన్ ఎమోషన్ ఆడియన్స్ షాక్ వాల్యూ తో చూస్తారు. మదర్ సన్ ఎమోషన్ ని ఫ్యామిలీ ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.

డైరెక్టర్ శ్రీకాంత్ థియేటర్ ఊగిపోయే ఎమోషన్ యాక్షన్ ను డిజైన్ చేశారు: న్యాచురల్ స్టార్ నాని

న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా న్యాచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

సెప్టెంబర్ మీకు బాగా కలిసి వచ్చింది కదా?

-నా కెరీర్ స్టార్ట్ అయిందే సెప్టెంబర్ లో. 'అష్టా చమ్మా' సెప్టెంబర్‌లోనే రిలీజ్ అయింది. 'భలే భలే మగాడివోయ్' కూడా సెప్టెంబర్‌లోనే వచ్చింది. ఇప్పుడు ఆ హిట్ సెంటిమెంట్ 'ప్యారడైజ్'కి వర్క్ అవుట్ అవుతుందని నమ్ముతున్నాను.

జడల్ క్యారెక్టర్ గురించి చెప్పగానే మీకు ఏమనిపించింది?

-కథలో నుంచి వచ్చిన లుక్ అది. నాకు చాలా కొత్తగా అనిపించింది. ఇప్పటివరకు నేను చేసిన పాత్రలు అన్నీ బాగా రిలేటబుల్‌గా, తెలిసిన ఒక పర్సన్ లాంటి ఫీలింగ్ వచ్చే రోల్స్. ఇందులో క్యారెక్టర్ మాత్రం జనరల్ సొసైటీలో పెరిగిన వ్యక్తి కాదు. అది ఏంటి అనేది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థం అవుతుంది. ఆ క్యారెక్టర్‌కి బిగినింగ్ నుంచే ఒక మ్యాడ్‌నెస్ ఉంటుంది. ఆ క్యారెక్టర్‌ని ఆడియన్స్ ఒక షాక్ వాల్యుతో చూస్తారు. నిజానికి తెలుగులోనే ఇలాంటి క్యారెక్టర్ చాలా కొత్త. నా మీద ఆ క్యారెక్టర్ ఇంకా ఫ్రెష్‌గా ఉంటుంది.

మీ సినిమాలంటే ఫ్యామిలీ ఆడియన్స్ కదా.. ఈ సినిమా ఎలా ఉంటుంది?

-ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూసే సినిమా ఇది. మదర్-సన్ ఎమోషన్ అద్భుతంగా ఉంటుంది. ఒక కమర్షియల్ సినిమా నుంచి ఏమైతే ఆశిస్తారో అన్నీ ఉన్నాయి. ఫ్యామిలీస్ అందరూ కలిసి హ్యాపీగా చూడొచ్చు.

అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా ఉండబోతుంది?

మేము 'జెర్సీ', 'గ్యాంగ్ లీడర్' చేశాం. బిగినింగ్ నుంచి ఎండ్ వరకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో హోల్డ్ చేసి పట్టుకెళ్లే అవకాశం ఈ సినిమాతో వచ్చింది. వందకి రెండింతలు చేశాడు. శ్రీకాంత్-అనిరుధ్ కిల్లర్ కాంబినేషన్. వాళ్ల వల్లే 'ఆయా షేర్', 'ఏషు నాగుల కట్ట' లాంటి సాంగ్స్ సాధ్యమయ్యాయి.

మోహన్ బాబు గారి క్యారెక్టర్ గురించి?

శ్రీకాంత్ కథ చెప్పినప్పుడే మోహన్ బాబు గారు అయితే బాగుంటుంది అని అన్నాడు. కాకపోతే ఆయన ఈ క్యారెక్టర్ చేస్తారా లేదా అనేది నాకు డౌట్. ఎందుకంటే చాలా నెగిటివ్, బ్రూటల్ క్యారెక్టర్. శ్రీకాంత్ కథ చెప్పడానికి మోహన్ బాబు గారి దగ్గరికి వెళ్లాడు. ఆయన చాలా ఎక్సైట్‌మెంట్ ఫీల్ అయ్యారు. అది చూసి నేను షాక్ అయ్యాను. ఈ కథ విన్నప్పుడే ఇది చాలా పెద్ద సినిమా అవుతుందని నమ్మిన మొదటి వ్యక్తి మోహన్ బాబు గారు. ఇందులో విలన్‌గా ఆయన చేసే కొన్ని పనులు ఉంటాయి. అవన్నీ చూసి ఆడియన్స్ కచ్చితంగా షాక్ అవుతారు.

లపాన్ ఇండియా ప్రమోషన్స్ గురించి?

ఈ సినిమా కంటెంట్ అన్ని ప్రాంతాల్లో రీచ్ అయ్యి ఉంది. చాలా అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం ప్రేక్షకులు ఎంతో ప్రేమను ఇస్తున్నారు. అందుకే డబ్బింగ్ విషయంలో అస్సలు రాజీపడను. వాళ్లు ఇచ్చే ప్రేమకు మనమిచ్చే కనీస గౌరవం అది. చాలా అద్భుతమైన క్వాలిటీతో అన్ని భాషల్లో రిలీజ్ అవుతుంది.

లమీ సినిమాల్లో ఎక్కువ యాక్షన్ ఉన్న సినిమా ఇదే కదా?

సినిమాల్లో యాక్షన్ కథలో భాగంగా ఎక్కడో ఒక మూమెంట్‌లాగా వచ్చింది. యాక్షన్‌గా ప్రొజెక్ట్ చేసేలా ఉండేది కాదు. కాకపోతే ఒక నటుడుగా అన్ని రకాలు ఎక్స్‌ప్లోర్ చేయాలి. మంచి యాక్షన్ సినిమా చేద్దామంటే నేను పెద్ద ఆసక్తి చూపించను. ఒక మంచి కథ చెప్పి అందులో యాక్షన్ ఉంటే ఇష్టపడతాను. 'ప్యారడైజ్' కథలోనే యాక్షన్ ఉంది. అందులో ప్రతి యాక్షన్ కూడా ఒక ఎమోషన్‌తో మొదలవుతుంది. ప్రతి దెబ్బ వెనక ఒక ఎమోషన్ ఉంటుంది.

లమీరు కెరీర్‌లో ఫస్ట్ టైమ్ చాలా ఎక్కువగా డ్యాన్స్ చేశారు కదా?

శ్రీకాంత్ దృష్టిలో నేను పెద్ద డ్యాన్సర్‌ని (నవ్వుతూ). నివ్వు డ్యాన్స్ చేస్తే మస్తు ఉంటది అన్న అని చెప్తుంటాడు. నేను డ్యాన్స్ చేస్తుంటే చాలా ఎంజాయ్ చేస్తాడు. శ్రీకాంత్ కోసం చేయాలనుకున్నాను. తన నమ్మకం నిజమైంది. పాటలు రిలీజ్ అయిన తర్వాత అందరూ సర్‌ప్రైజ్ అయ్యారు. చాలా గొప్పగా సెలబ్రేట్ చేసుకున్నారు. నేను ఎంజాయ్ చేశాను. ఇందులో రెండు పాటలు డ్యాన్స్ కూడా సినిమా నుంచి దూరంగా వెళ్లి చేసినట్టుగా ఉండదు. అది సిట్యువేషన్‌గా



ఉంటుంది. ఇందులో మరో పాట రాబోతుంది. 'ఆయా షేర్', 'ఏషు నాగుల' కంటే ముందే నా కారులో, ఫోన్‌లో లూప్‌లో ప్లే అయిన సాంగ్ 'అంజనా అంజనీ'. బ్యూటిఫుల్ సాంగ్ అది. త్వరలోనే రిలీజ్ అవుతుంది.

లమదర్ సెంటిమెంట్ గురించి?

మా గ్లింప్స్‌ని రిలీజ్ చేసినప్పుడు ఒక తల్లి తన కొడుకు గురించి చెప్పే కథగా మొదలు పెట్టాము. టీజర్‌లో కూడా మెయిన్ ఎలిమెంట్ మదర్ మీదే కట్ చేశాము. సినిమా మొదలయ్యేదే మదర్ ఎమోషన్‌తో, మదర్‌తో ఎండ్ అవుతుంది. ఆ ఎమోషన్ మనసులో నిలిచిపోతుంది. అది మీకు హ్యాంగోవర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. మూడు, నాలుగు రోజులు 'ప్యారడైజ్' మీ మైండ్ నుంచి వెళ్లదు.

ల'ప్యారడైజ్' అనేది ప్లేస్ గురించి?

'ప్యారడైజ్' అనే ప్లేస్‌లో సవారి అనే ఒక ట్రైబ్‌కు సంబంధించిన కథ ఇది. అక్కడ సవారీలకు గుర్తింపు లేదు. వాళ్ల ఉనికిని కూడా ఎవరు పట్టించుకోరు. వాళ్లని చంపేసినా సరే కేసు కూడా పెట్టరు. ఐడెంటిటీ కోసం చేసిన ఒక తిరుగుబాటు. 1984-85 టైమ్‌లైన్ మధ్య ఉంటుంది. 'సలార్', 'కేజీఎఫ్' సినిమాలు చూస్తున్నప్పుడు ఆ ప్రాంతాలు ఉన్నాయా లేదా అనేది పక్కన పెడితే అక్కడ చూపించిన వరల్డ్‌కి మనం రిలేట్ అవుతాం. ఇందులో ఉన్న 'ప్యారడైజ్' కూడా అలాంటి ఫీలింగ్ కలిగిస్తుంది. అలా రిలేట్ చేసుకునే ఫీలింగ్ ఇస్తుంది. సినిమా చూస్తున్నప్పుడు ప్యారడైజ్ ప్రపంచంలోకి వెళ్లిపోతారు. ప్యారడైజ్ ప్రపంచంలో లీనమైపోతారు.

లశ్రీకాంత్ ట్రీట్‌మెంట్ ఎలా ఉంటుంది?

శ్రీకాంత్ ఒక ఆడియన్‌గా మాస్ కమర్షియల్ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తాడు. తను ఏం చేసినా సరే తెలియకుండానే థియేటర్‌లో ఆడియన్స్ రియాక్షన్ ఎలా ఉంటుందనే చూస్తాడు. మానిటర్లు చూస్తున్నప్పుడు థియేటర్‌లో దీనికి రియాక్షన్ వస్తుందనిపించినప్పుడే టేక్ ఓకే చేస్తాడు. ఏదైనా సీన్ బాగా వచ్చిన రోజు నా దగ్గరికి వచ్చి 'థియేటర్ ఊగిపోద్దన్న' అంటాడు. అది తన నమ్మకం. తను మాస్‌ని ఒక దైవంలాగా భావిస్తాడు. శ్రీకాంత్ నరనరాల్లో మాస్ ఉంది. ఆ మాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుంది.

లఇందులో ఒక రెండు ఎపిసోడ్లు చాలా రాడికల్‌గా తీశాడు. నా ఫేవరెట్ ఎపిసోడ్స్. ఆడియన్స్ చూసి చాలా సర్‌ప్రైజ్, షాక్ అవుతారు.

ఇందులో చాలా రిస్కీ షాట్లు కూడా మీరే స్వయంగా చేశారు.. దానివల్ల మీకు గాయాలు కూడా అయ్యాయి అని విన్నాం?

నాకు ఇష్టం, ఓపిక ఉన్నాయి. అన్ని నేనే స్వయంగా చేశాను. ఇంకో 15 ఇయర్స్ తర్వాత డూప్‌కి అప్పచెప్తానేమో (నవ్వుతూ). డూప్ చేస్తే నేను ఎంజాయ్ చేయలేను. అది నా ప్రాబ్లం. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ అందరికీ చెప్తాను సినిమాలో లెగ్ షాట్ అయినా, హ్యాండ్ కనిపించే షాట్ అయినా నేనే స్వయంగా చేస్తా. స్క్రీన్ మీద చూసుకున్నప్పుడు 'అబ్బా.. ఇది డూప్ షాట్' అని అనిపిస్తే ఆ కాంప్లిమెంట్‌ను నేను జెన్యూన్‌గా తీసుకోలేను.

జడలతో నటించడం ఎలా అనిపించింది?

అందరూ ఆ లుక్ చూసి సర్‌ప్రైజ్ అయ్యారు. ఇందులో ప్రతి డీటెయిల్‌కి ఒక కారణం ఉంటుంది. ఇందులో మీరు చూస్తుంది సవారీల బొట్టు. ఎవరినైనా బలవంతంగా తీసుకెళ్లి టాటూ వేస్తే వాడు సవారీ అయిపోయినట్టే. అలాగే ముక్కుపుడక, చైను అన్నిటికీ ఒక ఇంపార్టెన్స్ ఉంటుంది. మేకప్ వేసుకోవడానికి గంట నలభై నిమిషాలు పడుతుంది. మళ్లీ మేకప్ తీయడానికి ఒక 20 నిమిషాలు పడుతుంది. కొన్నిసార్లు ఏకధాటిగా 36 గంటల పాటు షూట్ చేశాం. లోపల స్కాల్ప్ అంతా రెడ్‌గా మారిపోయేది.

-'ప్యారడైజ్' నా కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ యాక్షన్ బ్లాక్స్ ఉన్న సినిమా. ఫ్యూచర్‌లో కూడా ఇదే ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ యాక్షన్ చేస్తానేమో కానీ ఇంతకంటే ఎక్కువ కష్టపడను. ఎందుకంటే ఈ జడల వల్ల. ఈ జడలతో యాక్షన్ చేయడం అనేది ఎంత



సమస్యగా ఉంటుందో ఊహించలేం. ఈ సినిమా మొత్తం చాలా రోప్ వర్క్ ఉంటుంది. యాక్షన్ చేస్తున్నప్పుడు జడ రోప్‌కి చుట్టుకునేది. నా కష్టం చూసి ఫైట్ మాస్టర్లు ఈ కష్టం అసలు ఎలా భరిస్తున్నారని నా మీద చాలా జాలి పడ్డారు.

రాఘవ్ క్యారెక్టర్ గురించి?

ఇందులో తన బాడీ లాంగ్వేజ్ చాలా లైట్ హార్టెడ్‌గా ఉంటుంది. కానీ ఒక్కొక్కసారి చాలా బ్రూటల్‌గా ఉంటాడు. ఇందులో రాఘవ్‌కి సంబంధించిన మూమెంట్ థియేటర్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు. అలాగే సంపూ బిర్యాని పాత్ర కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.

హీరోయిన్ క్యారెక్టర్ గురించి?

ఈ కథలో హీరోయిన్ క్యారెక్టర్ చాలా సాలిడ్‌గా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఎమోషనల్ స్టోరీ ఆర్క్ చాలా ఇంపార్టెంట్. అది చాలా సర్‌ప్రైజింగ్ రోల్.

మీ అబ్బాయి జున్ను రియాక్షన్ ఏంటి?

తను ప్రస్తుతం 'ప్యారడైజ్' పాటలే వింటున్నాడు. వినాయక చవితికి 'ఏషు నాగుల' పాటని పెర్ఫార్మ్ కూడా చేశాడు.

ఈ జడల్ క్యారెక్టర్‌లో మీ అమ్మగారు చూసినప్పుడు వారి ఫీలింగ్?

మా అమ్మగారికి నేను ఎంత వైలెంట్ సినిమాలు చేయడం ఇష్టం లేదు. 'జులాయి' సినిమాలో లాగా కొంచెం పువ్వులు, అమ్మాయిలు స్టైల్‌లో హ్యాపీ సినిమాలు చేయమని చెప్తుంది (నవ్వుతూ).

ఫైనల్ అవుట్‌పుట్ విషయంలో నిర్మాత ఎలా ఉన్నారు?

అవుట్‌పుట్ విషయంలో, బిజినెస్ విషయంలో ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. అనుకున్న సమయంలో రిలీజ్ చేయడానికి అందరం ఒత్తిడి తీసుకున్నాం. అందరూ 24 గంటల పాటు పనిచేశారు. ఇప్పటికే సినిమా ఒకటి రెండు సార్లు వాయిదా పడాల్సి వచ్చింది. ఈసారి అనుకున్న సమయానికి ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావాలని, క్వాలిటీ కాంప్రమైజ్ కాకుండా ఇవ్వాలని మేము అందరం అహర్నిశలు పని చేశాం.

డైరెక్టర్ శ్రీకాంత్ టైమ్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి మీరు ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు కదా.. దానివల్ల కెరీర్ ఎఫెక్ట్ అవుతుందా?

ఏం ఎఫెక్ట్ ఉండదు. సుకుమార్ గారికి 'పుష్ప' డిలే అయినంత మాత్రాన కెరీర్ ఎఫెక్ట్ అయిందా? క్వాలిటీ ప్రొడక్ట్ డెలివర్ చేయనప్పుడే కెరీర్ దెబ్బతింటుంది తప్ప, డిలే వల్ల కాదు. క్వాలిటీ ప్రొడక్ట్ ఇవ్వడంలో శ్రీకాంత్ ఎక్కడ కాంప్రమైజ్ అవ్వలేదు. ఒక క్వాలిటీ ప్రొడక్ట్ ఇవ్వడంలో డిలే అయితే అది కెరీర్‌కి ఏం నష్టం ఉండదు. రిజల్ట్ మాత్రమే కెరీర్‌ని డిసైడ్ చేస్తుంది.

ఇందులో ఎవరితో యాక్షన్ చేయడానికి ఎక్కువ ఎంజాయ్ చేశారు?

ఇందులో యాక్షన్ చూడడానికి ఎంజాయ్‌గా ఉంటుంది కానీ చేయడానికి మాత్రం అంత ఎంజాయ్ కాదు (నవ్వుతూ). ప్రతి రోజు బురదో, వర్షమో ఏదో ఒక దాంట్లోకి తీసుకెళ్లి పడేసేవాడు శ్రీకాంత్. అది స్క్రీన్ మీద చూడండి బాగుంటుంది. కానీ చేయడానికి కాదు (నవ్వుతూ).

కీర్తి సురేష్ గారి సాంగ్ చేయడం ఎలా అనిపించింది?

మేము ఆల్రెడీ కలిసి పని చేశాము. ఇప్పుడు మరొకసారి పని చేయడం ఒక రీయూనియన్‌లా అనిపించింది.

-సోనాలి గారు మదర్ క్యారెక్టర్‌లో అద్భుతంగా చేశారు. ఇందులో హీరో ఎంత కష్టపడతాడో తల్లి పాత్ర కూడా అంత కష్టం పెట్టారు. వర్షాల్లో, బురదలో ఇలా రకరకాల చోట్ల తను ఎక్కడా కంప్లైంట్ చేయకుండా, కావాల్సినంత టైం కేటాయించి కోపరేట్ చేశారు. ఈ సినిమాకి తన బెస్ట్ ఛాయిస్. తనకు చాలా మంచి ప్రశంసలు వస్తాయి.

-ఇందులో నైట్‌లో జరిగిన యాక్షన్ సీక్రెట్స్ అన్నీ చాలా అద్భుతంగా ఉంటాయి. శ్రీకాంత్ ఫైట్‌ని కూడా ఒక సీన్‌లాగా రాశాడు. ప్రతి విజువల్ ఇంపాక్ట్ ఇచ్చుకునేలా డిజైన్ చేశాడు.

-ప్రేక్షకులు చాలా ఎక్స్‌పెక్టేషన్స్‌తో థియేటర్‌కి వస్తున్నారు. వాళ్లందరికీ సాటిస్ఫాక్షన్ చేస్తామనే నమ్మకం మా టీం అందరికీ ఉంది.

# జనసేనలో బీసీ నాయకులచేరిక.గాదె

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

జనసేనపార్టీఅధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్‌ఉప ముఖ్యమంతి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సత్తెనపల్లి పట్టణం 22వ వార్డుకు చెందిన పలువురు బీసీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో సిరిగిరి శ్రీనివాస్, సంగేపు వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలను విశ్వసించి పార్టీలో చేరిన సంగేపు వెంకటరామయ్యతో పాటు ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే జనసేన ప్రధాన లక్ష్యమని తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసి, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా




తీసుకెళ్లాలని కొత్తగా చేరిన వారికి సూచించారు. పార్టీలో చేరిన వారిలో సంగేపు వెంకటరామయ్య, సెగ్గం వెంకటేష్, శాతరాజుపల్లి శ్రీకాంత్, రాపోలు శ్రీకాంత్, సంగేపు మాధవరావు, ఆలకుంట సాయి, గొట్టిముక్కల ప్రసాద్, నంబూరి తిరుపతిరావు, బోడపాటి తిరుపతిరావు, గన్నవరపు శరత్‌బాబు, రుడుకు పవన్, నంబూరి దుర్గాప్రసాద్, సెగ్గం సుబ్బారావు, చీరాల రామయ్య, పి. శ్రీనివాసరావు, పి. శబరి గిరీష్, వి. సత్యనారాయణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి సిరిగిరి శ్రీనివాస్, సిరిగిరి మణికంఠతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం

మన సంస్కృతి.. మన గర్వం..




## విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





**హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 20:**

విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ తంత్రి అన్నారు. ఆర్ ఎస్ లోటస్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అత్యంత భక్తిశ్రద్ధలతో తమ అపార్ట్మెంట్ లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామ్మోహన్ రాధారి, వెంకట్రమణి, బ్రహ్మ, సత్య, అజిత్, ప్రసాద్, విజయ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 న తత్వం థియేట్రికల్ విడుదల






**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20:**

కొత్త కథతో, ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి కలిగించేలా తెరకెక్కుతున్న చిత్రం 'తత్వం' మర్డర్ మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలై మంచి ఆదరణ పొందుతోంది. కాగా ఈ చిత్రంను అక్టోబర్ 2 న సినిమాను థియేట్రికల్ విడుదల చేస్తూ నట్లు ప్రకటించారు మేకర్స్ . దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ మంచి ఎమోషనల్ కనెక్టవిటి ఉన్న థ్రిల్లర్ ఇది. సంగీతానికి స్కోప్ ఉన్న చిత్రమిది. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరికి నచ్చింది. ఈ సినిమాలో అన్ని ఎలిమెంట్స్ కుదిరాయి. అందరూ ఈ సినిమా కోసం ఎంతో సపోర్ట్ చేశారు. అర్జున్ కోలా ఈ రోజు కోసం ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్నాడు. అనుకున్న కథను మించి దర్శకుడు తెరకెక్కించాడు. అందరికి మంచి థియేట్రికల్ **ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా' అన్నారు.**

దర్శకుడు అర్జున్ కోలా మాట్లాడుతూ " సంగీతానికి ప్రాధ్యాన్యమున్న చిత్రమిది. చేతన్ భరద్వాజ్ కథకు తగ్గట్టుగా అద్భుతమైన ట్యూన్స్ ఇచ్చాడు. మన చుట్టు జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ ఆధారంగా తయారుచేసుకున్న కథ ఇది. కథ తప్పకుండా అందరికి ఎంగేజింగ్‌గా ఉంటుంది. వంశీ గారి అన్వేషణ తరహాలోనే అందర్ని కట్టిపడేసే సినిమా ఇది. ఈ సినిమాలో ఉంటే ట్విస్ట్ ఆడియన్స్‌కు షాకింగ్‌గా ఉంటుంది।'అన్నారు.

.ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: భరత్ రోంగలి, ఎడిటర్: విప్లవ్ నైషదం,కెమెరా: భరత్ పట్టి, డిఐ: భూషణ్, దర్శకుడు: అర్జున్ కోల, నిర్మాత: వంశీ సీమకుర్తి.,శ్వేత పసుపులేటీ

## తార్నాకలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు..
## విజయేందర్ లాషియల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..





**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20 :**

తార్నాక స్ట్రీట్ నంబర్ 10లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. విజయేందర్ లాషియల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు ప్రతిరోజూ విశేష పూజలు అందుకుంటున్నాడు. నవరాత్రుల సందర్భంగా భక్తుల కోసం ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. గత పదేళ్లుగా విజయేందర్ లాషియల్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, అన్నదానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.









## ఎం.ఐ.జి.హెచ్ కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు
## ముఖ్య అతిథులతో సందడి









**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,20.**

గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా భక్తిశ్రద్ధలతో ఘనంగా ఎం.ఐ.జి.హెచ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈసారి ప్రత్యేకంగా ముఖ్య అతిథులను ఆహ్వానించి వారి సందడితో నిర్వాహకులు కాలనీవాసులను భక్తులను ఆకట్టుకున్నారు. ముందుగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాలనీకి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు కాలనీవాసులు ఐదు శాలువాతో గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సి.హెచ్ సురేష్ బాబు విచ్చేసి గణనాథుడికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు నిర్వాహకులు ఆయనని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం గబ్బర్ సింగ్ సినిమా ఫేమ్ నటుడు సాయి కాలనీకి విచ్చేసి పూజలు నిర్వహించారు కాలనీవాసులు కలిసికట్టుగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎం.ఐ.జి.హెచ్ కాలనీకి రావడం చాలా సంతోషంగా ఉందని కాలనీవాసులు కలిసికట్టుగా ఉండి మట్టి గణనాథుని పూజించడం ప్రకృతి పర్యావరణాన్ని కాపాడడంలో భాగస్వాములవడం అభినందనీయమని వారు అన్నారు.

ఆదివారం మహా పూర్ణ హేమంత్ తో పాటు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని కాలనీవాసులు నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం మండపానికి కాలనీవాసులు అందరూ చేరుకొని భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ గణనాథుడికి మంగళహారతి అర్పిస్తూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకోవడం ఆటలాడుతూ సందడి చేస్తున్నారు. గణనాధుని కాలనీలోనే ఆటపాటలతో భక్తి సద్దలతో గంగమ్మ ఒడికి గణనాధుని నిమజ్జనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని కాలనీవాసులు తెలిపారు.

## రైతు బజారు నందు ఘనంగా ప్రజ్ఞ గణపతి నిమజ్జన కార్యక్రమం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,20.**

చల్లపల్లి రైతు బజారు నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం శుక్రవారం భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరితంగా జరిగింది.

రైతు బజారు ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుడికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, పునస్కారాలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు బజారు రైతులు, డ్వాక్రా మహిళలు, వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు భక్తి పాటలు పాడుతూ, కోలాటాలు వేస్తూ నిమజ్జన కార్యక్రమంలో సందడి చేశారు.





"ప్రతి ఏటా రైతు బజారులో ఐకమత్యంతో వినాయక చవితి వేడుకలు జరుపుకుంటున్నామని, రైతులు, మహిళలు తెలిపారు. మీ అందరూ కలిసి ఇలా పండుగల జరుపుకోవడం సంతోషంగా ఉందని" రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు. సిబ్బంది తెలిపారు.

గణపతి బప్పా మోరియా నినాదాలతో చల్లపల్లి రైతు బజార్ ప్రాంగణమంతా మార్మోగిపోయింది.

## ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ను కలిసిన
## డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు









**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20 :**

ప్రముఖ రచయిత, మేధావి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ను కలిశారు.

ఈ సందర్భంగా డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు తన రచనలను వారికి అందజేశారు. ఆయన రచనలను స్వీకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ఆయనను అభినందిస్తూ ఆశీస్సులు అందజేసినట్లు ప్రముఖ రచయిత్రి శశిబాల తెలిపారు.

దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్న ప్రముఖులను కలుసుకుని తన రచనలను వారికి అందించడం డాక్టర్ కృష్ణమోహన్ రావుకు లభించిన అరుదైన అవకాశమని ఆమె పేర్కొన్నారు. ఆయన అకుంఠిత దీక్ష, ప్రజ్ఞాపాటవం, మేధస్సు, భాషా--భావ వ్యక్తీకరణపై ఉన్న పట్టు వల్లే ఇటువంటి ప్రత్యేక అవకాశాలు లభిస్తున్నాయని ప్రశంసించారు.

డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు ప్రముఖ రచయిత్రి శశిబాల అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.

www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136